Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సుబ్బారావు, కూచిమంచి

శ్రీరాణీ రావు రమణయ్యాంబ అను పద్మనాయకవంశజ యొక్క జీవితచరిత్రము

కాకినాడ, 1926

Record no. 803

Subbārāvu, Kūcimañci

Śrīrāṇī Rāvu Ramaṇayāmba anu Padmanāyakavaṃśaja yokka jīvitacaritramu

Kākināḍa, 1926

Record no. 803

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

సుబ్బారావు, కూచిమంచి.

శ్రీరాణీ రావు రమణయాంబ అను పద్మనాయకవంశజ యొక్క జీవితచరిత్రము / కూచిమంచి సుబ్బారావుగారిచే రచియింపంబడినది.- 1. కూర్పు.- కాకినాడ : విద్యార్థినీసమాజ ముద్రాలయము, 1926.

44 p. ;22 cm.

Record no. 803

Subbārāvu, Kūcimañci.

Śrīrāṇī Rāvu Ramaṇayāmba anu Padmanāyakavaṃśaja yokka jīvitacaritramu / Kūcimañci Subbārāvugāricē raciyimpambaḍinadi.- 1. kūrpu.- Kākināḍa : Vidyārthinīsamāja Mudrālayamu, 1926.

44 p. ;22 cm.

Record no. 803

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీ రాజీరాపుర మాహాత్మ్యం

చరిత్ర

S.No. 593

Acc.No. 11839

803

94

శ్రీ రాణి రావు రమణయాంబ

(అను పద్మనాయకవంశజయొక్క)

జీవితచరిత్రము.

ఇది

గోదావరిజిల్లా పిఠాపుర నివాసియు శ్రీరాజా రావు చెల్లయ్యప్పారావు శ్రీరాజా రావు రామయ్యప్పారావు బహద్దరువారల

సంస్థానకవియు నగు

కూచిమంచి సుబ్బారావుగారిచే

రచియింపఁబడినది.

593
11839

హిందూసుందరినుండి పునర్ముద్రితము.

మొదటికూర్పు 200 ప్రతులు.

1926

కాకినాడ.

శ్రీ విద్యార్థినీ సమాజ ముద్రాలయమున ముద్రితము.

కాపీరైటు రిజిస్టర్డు]

[వెల రు 0—5—0

శ్రీరస్తు.

పీఠిక.

మనపూర్వులైననేమి? యాధునికులైననేమి? పెక్కురు కవులు ...త్రాంత గ్రంథములు సంగ్రహించి వానికనువాదములు గావించి ...ంగభంగముజేసియో నవయవకల్పనలుజేసియో, తమ పాండిత్యము ...పుటకు నొకరువ్రాసినకథనే యింకొకరు ప్రబంధమో నాటకమో వ్రాయదొడగిరి. ఈమధ్య గొందరట్టిపద్ధతి నిరసింపుచు వచనకావ్యములు చాలా తక్కువగానున్నవని తలంచుచు మనలో ననేకము లనువాదములేకాని స్వకపోలకల్పితములు లేనట్టె యున్నవని తెల్పుచు ...ము లేనిపోనికల్పితనాయకీనాయకులంజేర్చి మిథ్యాకథలల్లి నవలారచనకు గడగినారు. అయితే వాస్తవముగా బ్రపంచమున మానవులుగా జన్మించి జీవించి జీవయాత్రముగించిన స్త్రీపురుషులయాచరణలవలన వర్తనవ్యవహారములవలన లోకమునకుం గలిగిన లాభనష్టములు ప్రదర్శింపుచో దానివలనం బ్రజలకు హ్యా...మునకు నాటి ప్రయోజనముగల్గును కాని కల్పితనాయకీనాయకు లేవో మహత్కార్యము లొనర్చిరనియు సుగుణగణరాసులనియు వ్రాయుటవలన నావంతయు నాకర్షణగలుగదు గ్రంథములలోజేరిన మహామహులుగాక యీమధ్యకాలమందు మన యాంధ్రరాష్ట్రమున వెలసి సువర్తనలవలన నధికవిఖ్యాతినొందిన స్త్రీపురుషులు పెక్కురు కలరు. వారిజీవితచరిత్ర లిఖితపూర్వకముగా లేకారణమున వారియశస్సు మాసిపోవుచున్నది. కావున నట్టివారి యథార్థజీవితమును గ్రంథముగా వ్రాసి దానిచే నీతిజూపుట కవులకు ధర్మము, వాస్తవమగు స్త్రీపురుషులందు దాము వర్ణించుటకు దగినన్ని సుగుణములుండవని యెందురేమో పరమేశ్వరునియందు తప్ప మానవులయందన్నియు సుగుణములుండుట యసంభవము. గొన్ని మంచివియు గొన్ని చెడ్డవియు నుండకతప్పదు. అయితే కవులకొక సుగుణముదొరకినజాలును. దానింబట్టి యతివ్రు మహామేరువుజేసి వర్ణింపగలరు. నలుడు హరిశ్చంద్రుడు నిట్టివారే ఇంతియేకాక యెల్లకవులునెల్లకాలము వ్రాసినవేవ్రాయుచో గ్రొత్తనటునోవలసినవేనా? యనిర్ధ్బించి నేనొక నవీన

పంథ దొరికినాడను. మానప్రాంతమున వెలసి దమసుగుణవర్తనం వలన శక్తిసామర్థ్యములవలన బాలనానై పుణ్యమున బురుషులంగూడ ధిక్కరించు స్త్రీరత్నములయొక్కయు సామాన్యకుటుంబమునంబుట్టి మహారాజ్ఞులైన వారియొక్కయు నిజచరిత్రము వ్రాసిప్రచురింప నను కట్టినాను.

మనమానవులలోఁ గొందరు స్త్రీపురుషులకాత్తుగా దమ యవనత స్థితినుండి మహోన్నతపదవినొందుటయు నుచ్చస్థానమునుండి నీచస్థితికి వచ్చుటయు మనము నిత్యము ప్రత్యక్షముగా గాంచుచున్నారము. దీనినే మనవారు అదృష్టమనిచెప్పుచుందురు. అదృష్టమనగా నేలాగు వచ్చునో యేలాగుపోవునో ముందు తెలియరానిదనియర్థము. దానిరాక పోకలకు మానవుని గుణవర్తనలతో శక్తియుక్తులతో నేమియు సంబంధ ముగాన్పించదు. కొందరు ముఖలక్షణములంబట్టియు నితరచిహ్నలం గాంచియు నించుమించుగా నొకని భావియదృష్టముంగూర్చి సూచించు టయు గలదు,; కాని కొన్నితావులందది యగమ్యగోచరముగా నత్యా శ్చర్యకరముగాఁ దారుమారగుచుండును. చిన్నచిన్నవటుండగా మన మీకాలమున గాంచినవానిలో ముఖ్యమైనవి రష్యాచక్రవర్తియొక్క సర్వనాశనమును కెమాల్‌పాషాయొక్క రాష్ట్రాధిపత్యమును వింతలోని వింతలు. ఇట్టివానింగూర్చి యిదమిత్థమని నిర్ణయించువారు లేరు. యిదే వాస్తవముగ నదృష్టము, దీనిమూలరహస్య మాసృష్టికర్తయగు పర మేశ్వరునికిందక్క నొరులకుఁ దెలియరాదు. యిట్టియద్భుతమగు జీవిత వ్యవస్థలుగల స్త్రీపురుషులంగూర్చి మనమనేకగాథలు గాంచుచున్నా రము, వినుచున్నారము. అట్టివారిలో నీకథానాయకయగు శ్రీరాజా రావు రమణయాంబ యొకతెఁ. ఈమె యదృష్టము శక్తిసామర్థ్యములు కార్యఘటనలు సాహసౌదార్యములు బంధుప్రేమాభిమానములువినితీర వలసియున్నవి, కావున ముందుగా నీమెచరిత్రము లిఖింపుచున్నాను,

విధేయుడు,

కూచిమంచి సుబ్బారావు.

శ్రీరాణీ రమణయాంబ జీవితచరిత్రము.

:(0):

ప్ర థ మ ప్ర క ర ణ ము.

ప్రపంచమున "స్త్రీణాంచచిత్తమ్, పురుషస్య భాగ్యమ్ దేవో నజానాతి కుతో మనుష్యః" అను సామెతకలదు:—అనగా స్త్రీల హృదయమును పురుషుల భాగ్యమును, దేవతలకే తెలియదు. మనుష్యుల కెట్లుసాధ్యపడును? అనియర్థము; అయితే యీసామెత తలక్రిందుజేసి పురుషులమనస్సును స్త్రీలభాగ్యమును నెవ్వరికినిఁ దెలియవు, అనుక్రొత్త నీతి గరపిన మహిళామణి యొకనాటి కాలమున వెలయుచుండెను. ఆమెపేరు శ్రీరమణయాంబ. ఆమె సామాన్యజీవనాధారముగల కుటుం బమునఁబుట్టియు, గొప్పభాగ్యశాలినియై పుట్టినింటివారినే కాక సోదరీమ ణులను నితరబంధువులనుఁగూడ మహోన్నతదశకుఁదెచ్చి శాశ్వతజీవనో పాయములు కల్పించి వన్నెకెక్కినధన్యాత్మ. ఇట్టిస్త్రీరత్నముఁయొక్క సుచరి త్రము ప్రపంచమున సుస్థిరముగా వెలయవలసియుండ నణఁగి యదృ శ్యమైయుండుట యాంధ్రదేశమున కవమానకరము, చరిత్రలేఖకుల లోపమునైయున్నది. కావున నేనీలోపమును నివారింపఁబూని యీసుచ రిత్రయొక్క జీవితచరిత్రవలనఁ బ్రస్తుత స్త్రీలోకమునకుఁ గొంతనీతి ప్రదర్శింపఁదొడఁగినాడను.

భాగ్యశాలినియు వంశోద్ధారకురాలునగు నీరమణయాంబ జన్మ స్థలము పీఠికాపురసంస్థానమున జేరిన గోరస యనుగ్రామము. శౌర్యప్ర తాపములకు మానాభిమానములకు నిలయమైన పద్మనాయకవంశమున జన్మించెను, తల్లిదండ్రుల యింటిపేరు ఇనుగంటివారు. వారు శ్రీ చిన్నారాయనింగారు శ్రీ వెంకయాంబయను పుణ్యదంపతులు. వారికి

ఈచరిత్రనాయకమగు రమణయాంబ రమారమి క్రీ॥ శ॥ 1780 సం॥రమున జన్మించినట్లుఁ గన్పట్టుచున్నది, ఈమె జననీజనకులకుఁ బ్రథమ సంతానము. లోకమునఁ దల్లిదండ్రులు ప్రప్రథమమున నాడుపిల్లఁ గల్గుచో ముక్కువిఱిచి నిస్సారముగాఁ జూచుటకలదుకాని, మొదటిచూలున స్త్రీజన్మించునెడలఁ దల్లియొక్క శరీరదార్ఢ్యమునకు నిదర్శనమని శారీరశాస్త్రసిద్ధాంతము, అదియట్లుండ నాడు వెనుకవారికి శ్రేయస్కరమని జ్యోతిష్కసిద్ధాంతము కావున రమణయాంబ జన్మించిన తోడనే దైవకటాక్షమున నుద్భవించిన లక్ష్మీస్వరూపగా భావించి యామెతల్లిదండ్రులు మిగులసంతసించి కడు గారాబముతోఁ బెంచుచుండిరి. శాస్త్రసిద్ధాంతము వాస్తవమని నిరూపించుటకో యనునట్లు నాపుణ్యదంపతులకు శ్రీ రమణయాంబ వెనుక శ్రీ భావయాంబ శ్రీ వెంగయాంబ శ్రీ సీతయాంబ యనుకుమార్తెలును 1 నరసయ్య 2 పెదసూరయ్య 3 చినసూరయ్య 4 వెంకటరావు 5 తమ్మయ్యగార్లు అను విఖ్యాతనామములుగల యసాధారణ బలదర్పములుగల యైదుగురు పుత్రరత్నములును నుద్భవించిరి.

శ్రీరమణయాంబ రూపసౌందర్యములందు సుగుణవర్తనలందు నింటివారివల్లనేకాక బంధుమిత్రులవల్లను నాశ్రితసేవకాళులవల్లను బరిచారిక యాచక జనులవల్లనుఁగూడ మెప్పుఁజెందుచు విద్యాబుద్ధులు బడయుచు దినదినాభివృద్ధిఁగాంచుచుండెను, కొందఱు గృహస్థులయిండ్లలోని బాలికలవలె సోదరులతో సోదరీమణులలోఁ గలహింపక యసూయపడక యహంభావముదాల్పక వారియెల్లరయందు సరిసమానముగ దయాభిమానములుగల్గి కలిసికట్టుతనమునవర్తింపుచు, వారినివర్తింపఁజేయుచు

ప్రస్తుతము ఉండూరులోనుండు ఇనుగంటి ప్రకాశరావుగారు కిర్లంపూడి సూర్యారావుగారు వీరివంశజులే.

దల్లిదండ్రులకేబాధయుఁ గలుగనీయక మసలుచుండెను, ఆమె ముఖకాంతియు, విశాలనేత్రములు, దీర్ఘకుంతలములు, మందగమనము, మధురవాక్కులు, గాంభీర్యస్వభావము, నున్నతభావములు, గాంచఁగా గొప్పభాగ్యశాలిని గాఁదగిన శుభలక్షణములు ప్రస్ఫురింపుచుండెను; కాని యట్టిసందర్భములుమాత్ర మాచుట్టుప్రాంతమున నెట్టుఁజూచినను గోచరించుటలేదు. కావున నెచట నెట్టుల నేమికానున్నదో యొవరికిని నూహింపశక్యముగాకుండెను, అదియే యదృష్టము ముందెవ్వరికిని దెలియరానిది.

ఇట్లుండఁగా నక్కాలమున పీఠికాపురసంస్థానమొక్కటే యీ ప్రాంతమున వెలమవారల పాలనములోనున్న గొప్పరాష్ట్రముకాని; గృహకలహములచే దానికి వాస్తవప్రభు వీతఁడగునని యొకని నిర్ధారణచేయుట కనువుకాని దుస్థితిలోఁబడి దినదినగండములతో నిండియుండెను, ఇంతలో దానికి ముఖ్యవారసులెల్లరు దుర్ఘటనలమూలమున గబగబ మరణింపగా స్వప్నమందైనను మానవయత్నమునఁ దనకు రాజ్యమువచ్చునని తలఁపని రెండవనీలాద్రిరావు తనమేనమామయగు చింతపల్లి మాధవరాయుని ద్రోహతంత్రమున నకస్మాత్తుగ 1793 సం॥రమున పీఠికాపుర సంస్థానమునకుఁ బట్టభద్రుఁడగు సుయోగము చేకూఱెను, కాని యావని సక్రమముకానందున నప్పటికి నూతనముగా దేశాధిపత్యమై యధికారము వ్యాపింపఁజేయఁబూనిన యాంగ్లేయ ప్రభుత్వము వారు నీలాద్రిరాయుని సింహాసనాధిపతిగా నొప్పెదరో లేదో తెలియదు, ఇటులుండ నిదివఱలో ముఖ్యవారసుఁడై రాజ్యాధిపతి గాఁదగిన కుమార మహీపతిరాయుని మాయపన్నాగముచే గడతేర్చి, యారాజ్యమునిచ్చిన మేనమామ నామమాత్రమునఁ బ్రధానిగా నేర్పడినను దానుదెచ్చియిచ్చిన పదవియేకదా? యని గర్వించి నీలాద్రిరాయుని

మాట లక్ష్యపెట్టక యాతని నొకబొమ్మవలె గూర్చుండబెట్టి వెనుక నగ్బురుకాలమున హైదరాంఖానుఁడు గావించినటుల తానే రాజ్యపాలింప దొడగి యథేచ్ఛగా వర్తింపుచు ప్రజలను నానాక్షోభలు పెట్టుచుండెను. నీలాద్రిరావు మొగమాటముననో యశక్తతవల్లనో కొంతకాలము శాంతించెను. కాని తనయెదుటనే ఘోరమగు దుష్కార్యములు గావింపబడుట రాష్ట్రమున గోల హెచ్చిపోవుట కారణముగ నిఁక సహించి యూరకొనఁజాలక కొందరు బంధుమిత్రుల బలము సంగ్రహించి యాయన నా పదవినుండి తొలగించి కోటనుండి వెడలించి తానే పరిపాలన సేయనారంభించెను.

ఆసమయమున మంచి బలదర్పములుగల గోరస చిన్నారావు గారు (రమణయ్యాంబ తండ్రి) కూడ సాహాయ్యముగావించినవారిలో నొక ముఖ్యులగుటంబట్టి నీలాద్రిరాయప్రభువు మిగుల దయాభిమానములుగలిగియుండెను, ఇంతలో నింగ్లీషు దొరతనమువారు తమయధికారమును దృఢపరచుకొని దేశమున నెల్లప్రాంతములందువలెనే పీఠికాపురమునకుంగూడ సంవత్సరమునకు గొంతఁ కప్పమేర్పరచి 1802వ సంవత్సరమున నీలాద్రిరాయుని రాజుగా సమ్మతించి పూర్వపుమర్యాదలతో శాశ్వతపట్ట మొసంగిరి, దానితో ప్రభునియధికారము నిరాక్షేపముగా స్థిరపడిన హేతువున రాజ్యమెల్లఁ దక్కఁగా బరిశీలించి తగునుద్యోగులనేర్పరచి వ్యవహారములు కట్టుదిట్టముగావించుకొని స్థిమితమతియై వివాహముజేసికొనుటకై సంకల్పించెను, అప్పటికి శ్రీరమణయ్యాంబ పదునారేండ్ల వైవాహిక ప్రాయమున నలరుచుఁ దనరూపసౌందర్యములకుఁదోడుగా గుణవర్తనలుకూడ నిట్టివై మనోహరపుష్పమునకు సౌరభమువలె శోభస్కరములై వెలయ యశఃపరిమళము దిక్కులందు వ్యాపింపఁజేయుచు పీఠికాపురసౌధమునన్న నృపభ్రమరమునకుఁగూడ దాకి యాతని

హృదయము నిటుమరలించెను. ఇదియేగాక యాసమయమున దల్లిదండ్రులు సోదరులు బంధువులేని యూరాజునకు బదిమంది బలగముగల కుటుంబీకునితో సంబంధముగావించికొనుట ముఖ్యావసరమై యుండెను. యివి యన్నియు గోరసలో నొక చిన్నారాయునిగృహముననే వెలయుచుండెను, కాని యితరత్రా యెక్కడనుఁ బొడసూపుటలేదు. ఇందువలనఁ దప్పక శ్రీ రమణయ్యాంబను వివాహమాడుటకై తలంచి తనచెల్లెలిపెనిమిటియుఁ గొమరగిరి నివాసియునగు కోటగిరి శ్రీనివాసరాయాఖ్యుని పరిముఖమున రాయబారమంపగా వారు దమకుమార్తె భాగ్యము పండెనని సంతసించి యాతని నాదరించి గౌరవించి సమ్మతించి "సంధానము చేసి కార్యము నెరవేర్పుడని" వేడుకొనిరి. అంతట నాతఁడు వెడలి, సర్వము భావమఱిదికెఱిగించి, సాంప్రదాయకమగు బాంధవ్యము ననుకూల దాంపత్యముఁ జేకూరెనని తెల్పగా నీలాద్రిరాయప్రభువు మిగుల సంతసించి యుత్సవసన్నాహములు గావించి ది 17 మార్చి 1809 సం॥ర మున దివ్యవైభవముతో శ్రీ రమణయ్యాంబనుఁ బరిణయమయ్యెను, అపుడు "ఆహా! రాజ్యాధిపతి నౌదునని లేశమైన నెఱుగనిపురుషునకు రాజపత్ని నౌదునని యూహించుకొనుటకే సందర్భములేని స్త్రీరత్నమును నర్థాంగిగాఁ గూర్చిన పరమేశ్వరుని దాంపత్యఘటనాసామర్థ్య మేమనవచ్చును భళిభళీ! వీరుదీర్ఘాయుష్యులై సిరిసంపదలతోఁ దులదూగుదురుగాక" యని యెల్లరు సంతసించి దీవించిరి.

ద్వితీయ ప్రకరణము.

శ్రీ మహాలక్ష్మీ స్వరూపిణియగు రమణయ్యాంబ పీఠికాపుర సౌధమునఁ దన శుభపాదముంచినదిమొదలుగా నిఁక జెప్పుటకేమున్నది! భర్తయొక్క భాగ్యవృక్షము ఫలింపనారంభించెను; పంటలధికమయ్యెను ఆదాయ మభివృద్ధినొందదొడగెను. అందువలన దనకుముందువారు

సంస్థానపుకప్పము చెల్లించుటకు నానాయిడుములుబడుచుండ నీలాద్రిరాయభూపతి లక్షలకొలది ధనము సేకరింపగల్గెను, క్రమముగా నొకదానింబట్టి యింకొకటిగా కొవ్వూరు నగరము మునికొడవలి కోలంక ప్రత్తిలంక, అత్తిలి, దొంతమూరు, అన్నదేవరపేట, బోడపాడు, పెనుకొండ మునికొడవలి, ఖండవిల్లి, జగ్గంపేట, కాట్రావులపల్లి, వీరవల్లిపాలెము, గొల్లప్రోలు, కిర్లమపూడి, ముఠాలు వేలములో గ్రయమునకుగొనెను ఇట్టియెడ దాను వెడలకముందే భావిభర్తకు గొప్పరాజ్యాధికారయోగముతో జన్మించిన భాగ్యశాలినిపై నడుగిడినదాదిగా సమస్తవిధముల దరుగని ధనధాన్యసమృద్ధితోఁ బాడిపంటలతోఁ దులదూగఁజేయుచున్న యర్ధాంగిపై నాథునకెట్టియనురాగముండునో వర్ణింపనలవికాదుకదా? పతిప్రేమయు ననురాగముగల రమణాంబ యొడలుదెలియక బంధులను మఱచి నాకింతభాగ్యమబ్బినదని స్వాతిశయపూరితకాలేదు, సామాన్యగృహస్థులకీయబడిన తనచెల్లెండ్రను జులకనగాఁజూడలేదు; నిగర్వచూడామణియై తనభాగ్యమే వారెల్లరభాగ్యమని తలంచునటుల గౌరవాదరములతో మెలగుచుండెను. బ్రాహ్మణపుణ్యాంగనలను రావించి చీరెలు రవికలు ఫలములు వస్తువులు నొసగి వారిదీవెనలు బడయుచుండెను. దాసదాసీజనము లేవికోరిన నదియిడుచు వారిబిడ్డలను దనయాత్మజులుగా భావించి ముచ్చటపడుచుండెను. యేయేవారికేమికావలసిన నవి యరసి యిప్పించుచుండెను. తోటలనుండివచ్చు వివిధశాకములు సంస్థానోద్యోగుల యిండ్లకుఁ బంపించుచుండెను, భర్త శయనమందిరమున నున్నంతసేపును శయనాగారము స్వర్గతుల్యముగాదోఁపించి కడు భయభక్తులతో సకలోపచారములు సేయుచు జేయింపుచు నాతని మనస్సు నానందవార్ధి నోలలాడింపుచు ననేకరాజ్యకార్యములందు దగిన యోచనలం దెల్పుచు మంచిమంచి రుచ్యపదార్థములనారగింపజేయుచు

నేవిధమగులోపమును రాకుండఁ గాపాడుచు నాయన కనుసన్నల మెలగుచు నొక్కవిషయంబైన నకటావికటములాడక

గీ. అన్నమిడుతఱి మాతయై యలరుచుండు
నూడిగంబుల దాసియై యొప్పుచుండు
యోచనలుదెల్ప మంత్రియై యొనరుచుండు
శయనమున రంభగానుండు సాధ్వియువని.

అను నీతిని సార్థకపరచుటయేకాక భర్త కొలువుకూటమున కేగినపిదప గ్రంథకాలక్షేపము సేయుచు దర్శింపవచ్చువారిని గౌరవించి వారెవరో చెలియలవలనఁ దెలిసికొని వారితో ముచ్చటింపుచు యోగక్షేమములరయుచు గాలక్షేపముఁ సేయుచుండెడిది. ఆడుబడుచును నత్తకుమారుగా మన్నింపుచు గృహకృత్యములం దామెకుఁ బెత్తనమిచ్చి యామెను బిడ్డలను నకోటలోనే యుంచి వారికి వలయు వస్తువస్త్రాదులు తనతో సమానముగా నమర్చుచు సంతసపెట్టుచుండెను. తోఁబుట్టినవారింగూడఁ దరుచు రావింపుచు వారికి వలయునవెల్ల నిచ్చుచుండెను. చేయిరావలెనుకాని యామెకులోటేమి? తనరాజ్యలక్ష్మిగా భావించు భర్త యామెనేమిచేయుటకు సమ్మతింపకుండును?

ఇట్లుండి రమణయ్యాంబ తనభాగ్యమునకు సార్థకమగునటుల నేవిధముచేతనైనను దనభర్తృబంధులనెల్లరను బాగుచేసి శాశ్వతవసతులగల్గించి వృద్ధిలోనికిఁ దేవలెనని దృఢవ్రతము దాల్చి యుండెను. అందువలన దనప్రాణనాథుడు మంచి సంతోషసమయముననుండి మనమేమిచేయవలయును? కర్తవ్యమునుఁగూర్చియీభావమేమి? యనియడిగినపుడు తనయిష్టమే నాయిష్టము. నాముద్దుతీర్చుటయే తమయభీష్టము అనిపలికి కైకవలె ననంగతవరములుకోరి వ్యర్థపఱపక పతిమాటకు వ్యతిరేకమాడి యలిగి కూర్చుండక నాదని పట్టుపట్టి నిద్రాహారములం

మానక యాతని యనుగ్రహపాత్రమై యభీష్టమునననుసరించి భర్త
మనను తనసంకల్పముపైపు మరలించి, కలిగినందుకు నలుగురిని బాగు
చేయుటయే జన్మసార్థకమని బోధింపుచుండెను. తనరక్తబంధులలో
నెల్లరకు నెద్దియో యొకవిధమున శాశ్వతమగు జీవనాధారములు
కల్పించుటలోను నొకరితో నొకరు విడిపోవకుండ నన్యోన్యసంబంధ
ములు కూర్చి చుట్టరికమంటుగట్టుటలోను రమణయాంబచూపిన చాక
చక్యము, బుద్ధికుశలత, దూరదర్శకత, ప్రేమాభిమానము, ననువ
మానములు, ఏచరిత్రయందును నిట్టియుదారకార్యము లొనర్చినవారు
లేరు. భర్తకు దనయందెంత ప్రేమాతిశయమున్నను నాతఁడు తన
కెంత వశవర్తియైననుఁ గొంతధనమిప్పించవచ్చును, మడిమాన్యము
లిప్పించవచ్చును, కాని గ్రామములకు గ్రామములే ముఠాలకు ముఠా
లే యిప్పించుటయే రమణీమణికి శక్యమగును? కావున నిట్టిమహా
దానము లొనర్పఁజేసిన విదుషీమణియొక్క బుద్ధికుశలత కార్యనైపు
ణ్యము నసమానమములని చెప్పక తప్పదు. యీ శాశ్వత వసతులేవి?
యెవ రెవరికివ్వబడెను? అనువిషయ మిచట సంక్షేపముగా జూపఁబడి
నది. మున్ముందీ క్రిందపేరులు కథాసందర్భమున వచ్చును కాన జ్ఞాపక
ముంచికొనఁదగియున్నవి.

1 శ్రీరమణాంబయొక్క పెద్దచెల్లెలగు భావయమ్మను చిత్రా
డలో చెలికాని వెంకయ్యగారను నొక గృహస్థునికిచ్చి వివాహము
గావించిరి.

2 రెండవచెల్లెలగు వెంగయమ్మను కొత్తపల్లి నివాసస్థులును
గాకివాడకు గదలీ రాజాయని పేరువడసిన శ్రీరావు వెంకటరామునిం
గారికిచ్చి యుద్వాహమొనర్చిరి.

3 మూడవచెల్లెలగు సీతయ్యమ్మను చేబ్రోలు రావు జగ్గారా
యనింగారికిచ్చి పరిణయము జేసిరి.

4 * భర్తచెల్లెలను కోటగిరి శ్రీనివాసరావుగారను నాతనికిచ్చి
యిదివరకే వివాహముగావించియుండిరి. ఈపురుషులెల్లరు పీఠికాపుర
సంస్థానమునుండి కొంత వార్షికముఁగొనుచున్న నివేశనభూస్వాములు
మాత్రమై యున్నారు. ఈ స్త్రీలలో రెండవయామె దక్క కడమ
వారెల్లరు బుత్రపుత్రికా సంతతితో నొప్పుచుండిరి. (యీవివరము
కడపట వంశవృక్షమునఁ జూపఁబడినది. సోదరులచరిత్రలో గొప్ప
భాగము లేనందున నిచటచూపలేదు.

ఇట్టి యుచ్చదశలో సంతసానందములతో నిండి నిర్విచారముగా
నైదారేండ్లు గడలించెను. కాని రమణయాంబకు సంతోషమును స్థిమి
తముగానుంచక మనస్సులోఁ బరితాపముఁగల్గించు విషయమొక్కటి
మాత్రము సంభవించెను. ఒకరిని జూచి ముచ్చటపడుటయే కాని తమ
స్వంతసంతు లేకుండెను. అది కేవలము నీశ్వరానుగ్రహమునైనంగను
మహదైశ్వర్యస్థితిలోనుండి సమస్తవైభవములతో సలరారు రాజదం
పతులకుఁ బూరింపరానిలోపము సంపాదింపనసాధ్యమునైన యాయుంకి
ముంగూర్చి వారకుడవును ముచ్చటించికొనుచు ఖిన్నపడుట కారంభిం
చిరి, ఏమనగా వివాహమై యారేండ్లయినను రమణయాంబకు కులవర్ధ
నుడు, పుణ్యమార్గదర్శకుఁడు నగు నొకపుత్రుఁడుగాని పుత్రికగాని
బొడమలేదు, అదియే వారికొకగొప్పలోటుగాదోచుచుండెను, అందుకై
యామె యనేకవ్రతములాచరించెను, అనేక దానములంజేసెను, పూ
ర్వపుణ్యమును భగవదిచ్ఛయును లేనపుడు తాత్కాలిక కర్మలవలన
సద్యఃఫలమెట్లు గలుగును? అందువలన నిరాశజెంది కర్తవ్యమేమని
చింతింపబూనెను, అనేకవిధముల చర్చించికొనెను, భర్తతో జెల్పి నచ్చ

* (వీరికి నీలాద్రిరావు రమణయమ్మ గల్గిరి.)

చెప్పి తుదకుఁ దన పిన్నచెల్లెలగు *భావయ్యాంబ కుమారుడగు బుచ్చిసీతయ్యాఖ్యుని దత్తతగావించుకొనుటకు నొడంబరచెను మంచిశుభదినము నిశ్చయింపుడని పురోహితులకానతిచ్చి రాజదత్తతకై గొప్ప సన్నాహముఁ గావించెను. ఇదియే పీఠికాపురపుకోటలో మొట్టమొదట దానుజరిపిన శుభకార్యము. కాన రాజ్యమండలి సమస్త బంధుమిత్రుల నాహ్వానము జేసి రావించెను, యెల్లరిసమక్షమున భావసం॥ర ఫాల్గుణశుద్ధ పాడ్యమి శనివారమునకు సరియగు క్రీ॥ శ॥ 11 వ మార్చి 1816 సం॥రం తేదీని దివ్యవైభవముతో దత్తతగావించికొని వెంటనే మండలాధికారికి సమాచారపత్రి పంపించెను, అటుపిమ్మట శ్రీరమణయ్యాంబ సందర్భములు గనిపెట్టి రెండవచెల్లెలగు వెంగయ్యాంబకు పీఠవల్లిపాలెము మూడవ సోదరియగు సీతయ్యాంబకు నగరపుఖండమును; తనసోదరులకు అన్న దేవరపేట పల్లెకీలంకలు, వ్రాయించి యిప్పించెను. బుచ్చిసీతయ్యను దత్తతగావించికొనుటచే బాలుడులేనిలోటు తీరెను, కాని బాలికలేని వెలితి యటులేయుండెను. అందువలన సీతయ్యాంబకుమార్తె యగు బుచ్చెయ్యమ్మనుఁదెచ్చి చెంత నిడుకొని యభిమానపుత్రికగాఁ బెంచి, యాముబమచుట్టకొడుకును భర్తమేనల్లుడున్నునగు కోటగిరి నీలాద్రిరాయునకు నాబాలికనిచ్చి. కిర్లంపూడి ముఠా అగ్రహారముగా నొసగి వివాహము గావించి సాలంకృత కన్యాదానఫలము నొందగల్గెను, ఆయుద్వాహముఁగూడ పీఠికాపురపుకోటలో గొప్పయుత్సాహముతో జరుపఁబడెను కొత్తపల్లిలోని వెంగమ్మాంబకు సంతతిలేమిచే చేబ్రోలు సీతయ్యాంబ కుమారులలో నొకరగు రామారావు అను బాలుని నిప్పించి దత్తతగా

*ఈమె చెలికానివారి యాడబడుచును రమణాంబసవతియగు రాణీ భావాంబగా పొరబడరాదు,

వించి ఆబాలుని చుట్టరికము దూరముగాకుండుటకై *యాడబడుచు కూతురు అనగా కోటగిరి నీలాద్రిరాయుని సోదరియగు వెంకటరమణయ్య అను సుందరాంగినిప్పించి వివాహమొనర్చెను (చెల్లెలికొడుకునకు భర్తమేనకోడలి నెదురుమేనరికమిచ్చెను) ఈవస్నాగములవలన నెట్టిశాశ్వత జీవనోపాధులు నెట్టియనోన్యసంబంధ బాంధవ్యము లేర్పడినవో యొకపరి విమర్శించినచో నీమహిళామతల్లియొక్క బుద్ధిచాతుర్యమును గార్యదక్షతయుఁ దెల్లమగును, యిట్టియద్భుతకార్యములొనర్చిన ప్రజ్ఞావతి పద్మనాయక వంశస్త్రీలలో నెందును నున్నటుల చరిత్రంగాన్పింపదు, శుభములపై శుభములు జరుపుచు నేత్రోత్సవముగా గాంచి యానందింపుచు నిర్విచారముగాఁ గొంతకాలము గడపెను, ఆమె భాగ్యభానుడు నాకాశమధ్యమున కెక్కెను. కావుననే యపుడు

క॥ ఏడనుఁ దనమాటయె పై
యాడఁగ నెనలేని సౌఖ్య మందుచు నెపుడుఁ
జేడును జేరిమంజూడగ
వేడుకతోఁ గడపె నొక్కవిధముగ జెలిదాఁ

(అయితే) గీ॥ మంచి చెడ్డగ మారును; మైత్రియెల్ల
ద్వేషమగు; మోదమును గొప్పవగతమూడు
పేరుమారును మాయును విధివశమున
నెంతలో నేమిగల్గునో యెఱుఁగరాదు.

ఈ సూక్తివాక్యానుసారముగా మానవులజీవితము మధ్య తారుమారుగాకుండా గడవటకు నొకవిధముగా జరుగుట యసంభవము. యెప్పటి కేయవస్థ సంభవించునో యెఱుగరాదు. దానినే యదృష్ట మందురు. అది కాలచోదితమై మార్పునొందుచుండును. ఆ కాలము యొక్క మహాత్మ్యమునుండి తప్పించుకొనుటకుఁ బరమేశ్వరునికిఁగూడ

*అధికవిఖ్యాతులగు శ్రీ రావు జగ్గారాయప్రభువువారు వీరివంశములోనివారే.

కళ్యముగాదన్నచో మానవులమాట చెప్పనదేమి? వీరికి గర్భమనునది యొకటి తోడ్పడుచున్నది. కాలకర్మములకు లోనై నరులు వాని శుభాశుభ ఫలితమ్ము లనుభవించి తీరవలసినదే. రాజాధిరాజగుగాక భిక్షానుభిక్షుకుడగుగాక దానిందప్పించుకొన నేరడు. కాలశక్తి చూచు చుండగనే భూమిని నీరుగావించును; నీట భూమిం బుట్టించును; అధికు నల్పునిగా నొనర్చును; అసాధు నధికారిం గావించును; రారాజులను పదభ్రష్టులంజేయును; అనాథులను చక్రవర్తులంగావించును. కావుననే మహోన్నతస్థితిగతులుగల్గి, కులగౌరవ భాగ్యములతో మాత్రమే వెలయు చున్న కుటుంబమునబుట్టిన రమణయాంబను పీఠికాపుర సంస్థానపాలకుని పట్టపుదేవిగానొనర్చి నాసునిపేరుగాన్పుసుగాలింజేసిన కాలబలమే మేటిల బ్రతికూలముగామారి చూచుచుండగనే యయ్యున్నతస్థానము నుండి తొలగించి, భర్తతో వియోగపరచి యామరణాంతము నస్థిమి తములోముంచి యటులే జీవయాత్రి ముగింపజేసినదనుటలో నాశ్చర్య మేమియు లేదు. కాని సామాన్యముగా నంత జ్ఞానముగలవారు కొందరు మాత్రము దక్క నిట్టి యవస్థాభేదము గల్గినప్పుడు వగవని మానవులుండరు. రమణయాంబ తొల్లింటి యవస్థనంతను జిందరవందర జేసి శాశ్వత వియోగమునం గుందుటకు గారణభూతమైన యొకవింత ఘటన యొకదినమున సంభవించెను.

తృతీయ ప్రకరణము.

నీలాద్రిరాయ ప్రభువునకు పగటిభోజనమగుటతోడనే కొలువు కూటమునకేగి కొంతతడవు దనుక బంధుమిత్రాదులతో ముచ్చటించి పిదప నంతఃపురమునకువచ్చి శయ్యాగారమున విశ్రమించుట పరిపాటి యై యుండెను. ఇట్లుండ నొకనాడు శ్రీరమణయాంబ బుద్ధిః కర్మానుసారిణీ యనగా ముందుకురానున్న యోగమునుంబట్టి బుద్ధినడుచును

అను నీతినిబట్టి శిరస్స్నానమాచరింపగోరి తనయొంటి పెద్దపెద్ద నగలెల్ల నొలిచి తనప్రియదాసి యొడిలోవైచి ప్రభువువారు వచ్చుచో స్నానమాడి యిప్పుడే వచ్చెదనని ద్వారముకడ నిలువుమని చెప్పి స్నానాగారమునకు వెడలెను. విధిప్రేరణమున నానాడు ప్రభువు నియమిత సమయమునకు ముందే యటకు వచ్చెను. ఇంతలో గుజ్జుచేష్టలుగల యా పరిచారిక రాణి భూషణచోపభోగజేయక, యానగలెల్లదనయొంట నలంకరించుకొని పడకటింటిలో నిలువుటద్దముముందు నిలిచి తనయందము జూచికొనుచుండెను. అంతాతుగ ప్రభు వరుగుటతోడనే యాదాసి యచటి కొయ్యబారి యేమిచేయుటకును దోపకుచేం గానుసూలలాడు చుండెను. అది పదునారేండ్ల లేజ్ప్రాయమునందుండి హెచ్చుతగ్గులేక సొగసులొలుకుచున్న పొట్టనదేహమునకుం దోడు సహజసౌందర్యముతోగూడి వెలయుచు నిగనిగలాడుచు యౌవనకాంతులచే జూపరుల హృదయ మాకర్షింపంజాలి. మిన్నునంగి యుట్టిపడిన దేవకన్యయోయన దనరు చుండ నదృశ్యమున్నం గాంచుటతోడనే యాతనిడెందము చలించెను భువనమోహినిగాం గన్పట్టెను. ఆశ్చర్యవిభ్రమములతోగూడ మనోవికార మేర్పడెను. తోడనే పారిపోవనుంకించుచున్న యాసుం దరి నడ్డగించి కేలుపట్టి రాణి యేది? యని ప్రశ్నించెను, కంటనీరు వెట్టు చు వెలవెలబోయి మూగతో నోటమాట రాకయున్న యాదాసి చంపునేమో యనుభయమున స్నానముచేయుచున్నారని గద్గదస్వరముతోం బల్కెను. వెంటనే రాజు మాచినమయుము చేకూరెననియు సతి భోనాడుచో ముచ్చటగాంచి నావరియు దానిని మోహపరవశుడై యుక్తా యుక్తములు యోచింపక దానిని శయ్యాతల్పంబునంజేర్చి. మదనా నందసౌఖ్యమున నోలలాడెను. అపుడు లేడిగున్నవలెనున్న యులజాక్షి యప్పు ముద్దుగుమ్మతోటి కూటము స్థూలకాయురాలగు నర్తాంగనతోటి

కూటముకంటె వాటముగాఁగాన్పింప నానందపరవశుఁడై రమణయాంబ వచ్చునంతకు వెడలిపోయెను. ఈయుదంతము తనచెలులచే నాలించి రమణయాంబ గబగబ స్నానముముగించి దివ్వెనటకు రాఁగా నాదాసి తన యకార్యమునకు వగచుచు గొప్పముప్పువచ్చునని గజగజ వణఁకుచు చిందరవందరమైన భూషణము లూడదీయు సడావడిలోఁబడి చెదరిన కుంతలములు ముడియుముడని చీరెయు సర్దుకొనుటకు సావకాశము లేక కలవరపడుచుండెను. ఇఁక దనపని దాఁగక బయల్పడెనని వెరచి గుండె పగులఁ గెవ్వున నార్చి నలదన్నను ప్రభువు బలాత్కరించెనని యామె పాదములపైఁబడి విలపింపసాగెను, ఏదో అయినది అది నీతప్పుగాదు నాతప్పు, నీవంటిదాని నిచటనుంచుటే తప్పు, అయితే చేతబట్టుకొనుమని యిచ్చిన యీనగలేల పెట్టుకొంటివి? అని యదలించి మండిపడి పట్టి యీడ్చి గట్టిగా మోది యావలకు గెంటించివైచెను, ఇట్టిపని యగునని యేవతోనున్న రాజు యేమియు నెఱుఁగనటుల నటకువచ్చి నిష్కారణముగా నేలకొట్టెదరు? అదేమిచేసినది? మీరిచ్చుటవల్ల ధరించినది. పుట్టినింటిదాసి, చిన్ననాటిచెలి, తోఁబుట్టువలె మెలఁగుచున్న ప్రియసఖి దీనిపై నింతకినుకయేల? అని మందలింపఁబూనఁగా రమణాంబ పరిణయమైనదాదిగా నెన్నఁడు నెదురాడని వినయశీలయయ్యు నాఁడు శాంతము గొంతవీసి. "చాలును మీ శ్రీరంగనీతులు చాలసంతసించితిని, మీసంగతి యంతయుఁ దెలిసినది. ఇఁక నీనటనలేల?" అనుటకేమున్నది? చేయుటకే మున్నది? మీరు పురుషులుగదా?" అని నిష్ఠురముగాఁ బలికెను. అట నున్నచో మాటకు మాట పెరిగి గందరగోళము పొసఁగునని భయమున గొల్వుకూటమునకు వెడలిపోయెను, రమణయాంబకు గొప్పమనోవేదన యావిర్భవించెను, అకటా యెన్నఁడును లేనిదుర్బుద్ధి నేఁడు నాకేందుకు గల్గెను? ప్రభునికంటఁబడకుండ జాగ్రత్తపెట్టిన నేఁడుకినినేల నిల్పితిని?

నిల్పిన నాభరణము లెందుకిచ్చితిని? అవి పట్టుకొని కూర్చుండక యీ కులట వానిం దాల్చుటేల వచ్చెను? సమయమునకు ముందు పతియిటకేల రావలసినపని కల్గెను? యిదియంతయు నేదియో అనర్థకమునకు మూలము. ఇంక నేమికీడు మూడనున్నదో! యని వగచుచు ననుభవింపక తీరునా? యని చింతింపుచుండెను. నాఁడు మొదలు నిద్రకు మన మలికిక చొప్పడెను. రాజు మునుపటివలె నంతఃపురమునకు వెడలక, వెడలినను మనసిచ్చి మాటలాడక లజ్జాభయములవలనఁ గొంతకాలము పరాధ్యాహ్నముగాఁ గన్పట్టుచుండెను. ఒకనాఁడు రమణయాంబ నయవినయములతో ననేక ధర్మములు దెల్పి వేడెను, భయపెట్టెను, ఆక్షేపించెను, దెప్పెను, వివిధోపాయములచే నాయన మనసు పరాధ్యాహ్నమునుండి మరలింప యత్నించెను; కాని కార్యకారిగాలేదు. కొంతసేపు దానేమియు నెఱుఁగనని యిఁక జేయునది సమయోచితముగాఁ బల్కి మాటల మఱల్చ దేపని సేయఁబూనెను. బ్రతిమాలిన కొలఁదియు బింక మధికమయ్యెను; అడిగినకొలఁది యాగ్రహ మమితమాయెను. భయపెట్టిన కొలఁది తెగింపు హెచ్చుచుండెను. ఆదాసి నెపమైన బయటికిఁ గొనిపోవుట మానెడును, యది యాతని కంటకుండ నిర్బంధములోనుంచుట కామెయు సర్వశక్తియుక్తులుం జూపెను. తుదకు రాజు సంకోచ లజ్జాజవనికలం ద్రోసి దుస్సాహస రంగమునం బ్రవేశించి నీతిరాహిత్యపు నాటకి మహాపఁజొచ్చెను. ఆదాసి నెపముతో కొంపోయి దూరమున నొక సౌధాంతమున నుంచి యహోరాత్రము లచటనే వసించి, రాణివాసమునకేగుటయే మానివైచెను. పాపము మహాత్మురాలగు రమణాంబ భర్తృ వహింపఁబోఁదగు బాధ్యముఁ బాపికొనవలసినదే. కాని శాంతము వహించి యోర్చి యేమిజరుగునో యని నిరీక్షింపుచుఁ గాలముగడపెను కాని రమణయాంబ మనసునకెట్టి వెతగల్గియుండునో వర్ణించువారెవరు?

గీ॥ "ఆఁడుబడుచుల కోఁతల కాఁగవచ్చు
సత్తమామల యారండ్ల నడఁపవచ్చు
భర్తతోఁ బోరుచున్నైన బ్రతుకవచ్చు
పడిసవతితోడ గాలంబుఁ గడుపవశమె!

అనుచటుల సర్వమగు సహపత్నియైననే స్త్రీల కసూయా ద్వేషము లావరించుట నైజముగదా! అట్టిస్థితిలోఁ దన దాసియైన యొక కులట తనకు సవతియై తనకాపురమునకు నిప్పుఁబోసినపుడు మానవతి యగు నుత్తమాంగన యెట్లోర్చును? వారి ప్రాణములుబాపి తాను పోగొట్టుకొనక మానదు. యెంతశాంతురాలైన నెఱిఁగి యెఱుఁగనటుల నెచ్చటనోగాక యెదురొమ్మువిూఁది కుంపటివలె నెదుట నొకే ధామమున నిట్టి యకార్యము జరుగుచున్నపు డెట్టులోర్వఁగలదు? యెంత కాలము? ఆమె నిజముగా దృఢదీక్ష బూనుచో వారిర్వురి నొక త్రుటిలో నంతమొందింపఁగల బలగ మామెకు గలదు కాని జనమునకో పాపభీతినో యెప్పటికైన మతి విరగకుండునా యను నాశవల్లనో యట్టి పనికిఁ బూనక సోదరులం బిల్చి మీకేమైన సాధ్యమగుచో నాతని మందలించి నీచకార్యము మాన్పించి యథారీతిని వర్తింపఁజేయుఁడు, లేదా నన్నింటికిఁ గొంపోవుఁడు, రెండును గాకున్నచో మీకు నేను లేనని నీళ్ళువదలుకొనుఁడు, భర్త మన్ననఁ దక్కి నికృష్టజీవినై యిచట వసించి బ్రతికియుండుటకంటె శిరచ్ఛేద మింకొకటిలేదు, మీరిందరుండి యీవంతయు నానంత దీర్పఁబూనకున్నారు. సరేనామార్గము నేను జూచికొందు" నని తెల్పగా శౌర్యదర్పములందును బలపరాక్రమములందును, కొండుసందనులం దలదన్ను పెదసూరయ చినసూరయాదులు నాగ్రహమున రుద్రాకారులైననుఁ గార్యజ్ఞులు దూరాలోచనపరులు నౌటచే నామె మాటలచేఁ ద్వరపడక "అక్కయ్యా శాంతింపుము, ఇంకనుఁ

ద్వరపడకుఁడు. దినముల సామాన్యమున నిట్టి యిక్కట్లు సంభవించును నాటివటుకుఁ దమమాట కడుగుదాటని రాజు నేడిటుల వర్తించుట కాలకర్మవశముకంటె వేఱుకాదు. మఱల సుదినములు రావచ్చును. కలకాల మొకరీతినేయుండునా? యెటులో యోర్చి పరమేశ్వరు నెద నిల్పి యింకఁ గొన్నిదినములు గడపుఁడు, పిదప యోచించుదము మీమాటని సేమియుజేయఁజాలక యూరకుండలేము. ఉన్నది, యేదెటు వచ్చిన మనకే మోసము, బలాత్కారసంఘటన మేమి రసవంతమగును? "అని తెల్పఁగాఁ గొంతకాల మోపికబట్టి తాళి నిల్చి చతుర్విధోపాయములచేత నాతని మరలింపఁ జూచెను, కాని కార్యముకాలేదు. సరియే కదా క్రమముగాఁ దొండముదిరి యూసరవిల్లియైన సామెతగా బ్రిణమించెను, ఊళ్ళోవున నాభోగినీ కాంతకు తమ్మయ్యయను కొడుకును సూరమ్మయనుకూతురుసుజన్మింపగా వారిని నిజమగుధర్మపత్నికి బుట్టిన వారివలె భావించి మెత్తికొని బహిరంగముగా సభకు గొంపోయి తొడలపై గూర్చుండ బెట్టుకొనుటయే కాక సమముగాఁ గూర్చొని సహపంక్తి భోజనములుకూడా చేయనారంభించెను, (యీకార్యమే నీలాద్రిరాయుని యశస్సునకు గొప్ప కళంకము దెచ్చినది.) అట్టి తరుణమున మానవతియగు నేస్త్రీరత్నము సహించి యూరకొనఁగలదు? ఇఁక గార్యములేదని సమస్తబంధులను రావించి భర్తకడకు కడావటి రాయభారమంపి యామె నిబంధనల కాతఁడొడఁబడక యటులే తినుచుఁ బనియుండుమని మారువల్కు పురుషునకు నాటికి నేటికిఁ గూడ గల దారుణ స్వేచ్ఛాధికార బలము ప్రదర్శింపగా రమణయాంబ సకలపరివారమును సంసిద్ధపరచి కోటలోగల సమస్తచరాస్తియు నెత్తించుకొని దత్తపుత్రుని పుత్రిని వెంటగొని ది 5-1-1819 సం॥ రమునఁ బుట్టినిల్లగు గోరస గ్రామమునకు వెడలిపోయెను. ఆసమున నాపురమంతయుఁ నట్టుడికి

నట్లు ఉడికిపోయినది, యెవరికి నన్నపానములు నోటికిఁబోవలేదు. గర్భవతి యగు సీతామహాలక్ష్మిని శ్రీరాముఁ డటవికిఁ బంపిననాఁడు అయోధ్యావాసు లెట్లుగుందిరో రమణయ్యాంబ వెడలినపుడు పీఠాపురవాసు లట్లు చింతించిరి. రాజుని దూషింపనివారు రమణయ్యాంబకై చింతింపనివారు జైనతంత్రమున కబ్బురపడనివారు, నాబాలవృద్ధులలో నెవ్వరును లేకుండిరి. ఏమనగా నెల్లరు నేదో యొక విధమున నొక యుపకార మామెవలనఁ బొందినవారు గానే యుండిరి.

రమణయ్యాంబ తనది యని రాజదని చూడక తనుసేసినలు కొల్లపెట్టినట్లు వస్త్ర, భూషణ, వస్తుజాలమెల్లఁ జీవరులతో సహా తుడిచికొనిపోయెనని నేటివఱకు వృద్ధులు చెప్పుకొనుచుందురు, అట్టి సమయమున ప్రభువు బంధువుల భయముననో తన యకార్యపు లజ్జవలననో లోపనుండి బయటకు రాలేదు, పలుదనలేదు, వారింపలేదు. మోహాంధులగువారు పామరులైననేమి? పండితులైననేమి? సేవకులైననేమి? రాజులైననేమి? యుక్తాయుక్తపరిజ్ఞాన హీనులగుట స్వభావము. ఈయన వర్తనంగూర్చి యింత వ్రాయవలసిన పనిలేదు. కాని రమణయ్యాంబ భర్తతోఁ బోరాడి పుట్టింటికి వెడలెననుమాట పెక్కండ్రు చెప్పుకొనుట కలదు. అయితే సింహులో నేరమెవరిదో తెలియక యామెపైనే దోషమారోపించుటయుఁ గలదు. అందువలనఁ బతివ్రతా శిరోమణి యగు నామె నిర్దోషత్వము ధృవపరుచుటకై విస్పష్టముగా వివరింపవలసివచ్చినది.

చతుర్థ ప్రకరణము.

రమణయ్యాంబ తన దత్తపుత్రునిఁ గూడఁ దోడ్కొని వెడలుట వలన గొప్పరాజ్యవివాదలు రావచ్చుననియు, సంస్థానము దత్తునిపేర లెఖ్ఖలలో జేర్చుమని వ్రాసియుండుటనుబట్టి యానాటి నిబంధనల ననుసరించి యతని పక్షమున రచ్చకెక్కక మానదనియు సంశయుండు

గానే జాగ్రత్తపడుట శ్రేయస్కరమనియు, నిశ్చయించి సీరాద్రిరాయప్రభువు ప్రమాదీచనామ సం॥ర కార్తిక శుద్ధ పౌర్ణమీ జయవారమునకు సరియగు ది 2 వ నవంబరు 1819 వ సం॥రమున కాట్రావులపల్లి దొంతమూరు గురజనాపల్లి జగ్గంపేట ముఠాలు భోగినీకాంత బిడ్డలగు *సూరమ్మకు తమ్మయ్యకు శాశ్వతదానశాసనముగా వ్రాసియిచ్చెను.

అందుపైని రమణయ్యాంబ తగిన బుద్ధిమంతులతో యోచించి ఆదానము చెల్లరాదు. లెక్కలలోఁ జేర్పరాదు, సంస్థానమంతయు నిదివఱకే దత్తపుత్రునిపేర నమోదు కావింపబడినదని బుచ్చితమ్మయ్య పక్షమున ది 6—11—1819 సం॥రమున రాజమహేంద్రవర న్యాయస్థానమున వ్యాజ్యము వేయించెను. అయితే రాజు విస్తార ద్రవ్యము వెచ్చించుటచేత నాముఠాలు రాజుయొక్క స్వార్జితములనియు, నతని యిష్టానుసారము గావించుకొనవచ్చుననియుఁ దీర్మానించిరి. కాని అదివఱకు సంస్థానమేదియు లేక కట్టుబట్టలతో వచ్చి రాజ్యాధిపతియై ఆ సంస్థానద్రవ్యము గాక యొక చిల్లిగవ్వయైనను లేక యున్నపుడు, సంస్థానద్రవ్యముతోఁ గొన్న యాముఠాలు అతని స్వార్జిత మెట్టులాయెనో యెవరును విమర్శించినవారు లేకుండిరి. అంతయు ధనబలమే కదా! న్యాయాన్యాయ నిర్ధారణ గావించునది. దీనితో భార్యాభర్తలకు బహిరంగమగు వ్యాజ్యసమరము ప్రారంభమై యామరణాంత మవిచ్ఛిన్నముగాఁ జెలరేగుచుండెను. ఇంతలో భోగినీకాంతకు ఋణానుబంధము తీరగాఁ బూర్వముఁ జేసికొన్న సుకృతఫలముగ కించిత్కాలము మహారాణీపదమున నిల్చి భోగభాగ్యము లనుభవించి, మరణించెను. దాని బిడ్డ లాయాగ్రామముల కనుపబడిరి. అపుడు రాజునకుఁ బట్టపుదేవియు భోగినీకాంతయుఁగూడ లేమిచే నేమియుఁ దోచక కలవరముగానుండెను

*ప్రస్తుత కాట్రావులపల్లి జగ్గంపేట వారీ యిరువురి సంతతివారే

అప్పుడైన రమణయాంబను గావించుటకు మోము జెల్లకుండెను. ఆమె తనంతటఁ దానై వచ్చి, బ్రతిమాలినచో నేలుకొందుమని బింకములు చూపఁదొడగెను. ఎంగిలికూటికి నేవాసించుదానను గాను యేదెట్లైన సరే యని యామె పల్కెను. మనసు విరుగుచో మరల నత్తుకొనుట దుర్లభము కదా! ఇంతియేకాక యంతపరిత్యక్తు వైరమేర్పడిన పిదప తిరిగి యెట్లు గలసికాపురము సేయుదురు? ఇంతకు నిర్వురును వైరాగ్య భావమున లేరు, పోరవిడిచిన త్రాచు వరిగెలవలె నిర్వురు యౌవన దర్పములచే విజృంభించియున్నారు, ఇఁక సంధానమెట్లుగల్గును? అందువలన ప్రభువు మరల వివాహమాడుటకై ప్రయత్నింపబూనెను. ఈ వార్త యాలించి రమణయాంబ తానుండగా భర్త మరలఁ బెండ్లాడ రాదని వ్యాజ్యము వైచెను, కాని పురుషుఁడు బహుభార్యల నొకమారే పెండ్లాడు హక్కును హిందూ ధర్మశాస్త్రము ప్రసాదించియున్నది, కావున నీలాద్రిరావు పురుషుఁడు రాజు నగుటవల్ల మరల వివాహము గావించికొన వచ్చునని 12—12—19 సం॥ రమున న్యాయజాతులు ధర్మతీర్మానమొసగిరి, ఆతీర్మానము నాధారపరచుకొని నీలాద్రిరాయభూపతి చిత్రాడ చెలికాని రామారాయనింగారి మూడవ కుమారీమణియగు *భావయాంబను ది 4—1—20 సం॥ రమున వివాహమాడెను, ఆదినమున రమణయాంబ పడిన పరితాపము పల్కింపనలవికాదు. అట్టి యుచ్ఛదశకు గొంపోయి మరల నట్టి యవమానము గల్గించిన విధిని దూరుచు నన్నపానములు మాని శోకించెను కాని, యంతతో నూరకొనక రాజు నన్ను విడనాడి యింకొకతెనుఁ బెండ్లియాడెను కాన నాకు భరణ మిప్పించు డని 14—2—20 సం॥ రమున మరల నొక వ్యాజ్యము ప్రవేశపెట్టెను. రాజు మరల ద్రవ్యము వెదజల్లి గొప్ప

* ఈమె వంశములకే ప్రస్తుత పీఠికాపుర ప్రభుని తాతగారు పుట్టిరి.

న్యాయవాదుల నియమించి సాక్ష్యులంగూర్చి ఆమె తనయూర్జ మీరి వర్తింపుచుఁ గ్రోధావేశమునఁ దనంతట తానే పుట్టినింటికి వెడలిపోయెను, భరణముకంటె వేయి మడుగులైన లక్షలకొలది వెలగల వస్తుసంపోహమెల్లఁ గొల్లగొనిపోయెను, మరియు వివాహవిచ్ఛేదము గూడ నైనదికావున మనోవర్తి నిప్పింపరాదనివాదించి సాక్ష్యవాంగ్మూలము నొసంగగా గోర్టువారు అదిసమ్మత 31 అక్టోబరు 1822 సం॥ రమున రమణాంబ వ్యాజ్యము గొట్టివైచిరి,

దీనితో రమణయాంబ యాగ్రహము మిక్కుటమయ్యెను. స్త్రీ సహజశాంతస్థితిలో నుండిననే తప్ప యుద్రేకముగల్గి విజృంభించుచో మహాశక్తిస్వరూపిణి యగును, ఆ యరవడి నాపుట యెవ్వరికినిఁ దరము గాదు; పురుషునికంటె బహు సాహస విక్రమములతో వెలయుచు నెట్టి ఘోరకృత్యములైనఁ జేయుచుండును, ఆమె కాంక్ష యనివారణీయము; పగ తాండవమాడుచుండగ; కావున భర్తపై నెట్లైన గసితీర్చుకొనవలయునని దృఢదీక్షవహించి నీలాద్రిరాయుని దత్తపుత్రునికై తన చెంతనున్న బుచ్చితమ్మరాయాఖ్యునిచేఁ దాను సంస్థానమునకు వారసు నొటవలన రాజుచే మరణపర్యంతము నష్టమగు భరణమిప్పించి తనకు ప్రాయము రావేగమే సంస్థానము తనకు వప్పగించవలయునని బందరులో నొక వ్యాజ్యము వేయించెను నీలాద్రిరాయునకు రమణయాంబతో వియోగము గల్గినది మొదలుగా నొకనాఁడునుఁ దీరికలేదు, మనస్థిమితము లేదు; మరల బెండ్లాడిన కాంతతో నిశ్చింతగా సుఖించుటకు లేదు మట్టిపైమట్టి యనునటుల వ్యాజ్యముపై వ్యాజ్యము వైచుచు రొక్కధనము బంగారునగలు మొదలైనవి వినియోగించి యామె చులాకనగా వ్యవహరింపగా సంస్థానాదాయము తప్ప యింట నే వెలగల వస్తువును లేని యాతఁడు ద్రవ్యమునకై నానాకడుగండ్లు పడుచుండెను-

ధనమూ వృథాగా బూడిదలోఁ బోయవలసి వచ్చుట; శ్రమయూ పడవలసివచ్చుట; యటులుండ నేధర్మకార్యము జేయుటకు వీలు కాకుండెను. వచ్చు నాదాయమంతయు వ్యాజ్యములకే వ్యయపెట్టవలసి వచ్చి చేసికొన్నందు కనుభవింపక దీసునా? యని పశ్చాత్తాపపడి వగచు చుండెను. ఇఁక నీవ్యాజ్యముతో మతి చంచలించిపోయినది. దత్తపుత్త్రునికిఁ దాను వ్రాసియిచ్చిన యొడంబడికపత్త్రము కాదని చెల్లరాదని వాదించుట కనువుగాకుండెను. రాజకార్యవేత్తలతో న్యాయవాదులతో యోచించి యెంత ధనము వ్యయమైనను సరియే; సగము రాష్ట్రము పోయినను సరియే; కేవల మబద్ధమాడియైన ఘోరకృత్యమొనర్చియైన నిది విడుదలజేసికొనక తీరదు లేనిచో నాయధికారమునకే గొప్పముప్పు వచ్చును.'' అని బిత్తియాలగా ధనమున కాశించి రాజులదఁ జేరి యిచ్చకములాడుచు నేయకార్యమునఁ జేయుటకుఁ జేయించుటకు సిద్ధపడువారు, నేయుపాయమునైనఁ గావింపుమని ప్రేరేపించువారు, పాపభీతియు, లజ్జాభిమానములు లేని నీచాతినీచులు క్రూరకర్ములు బొక్కాడిగాండ్రు నేకాలమున నుండురుకాన నొకపన్నాగము పన్నిరి. ఆయెత్తు బడిమీఁదఁగాని నెగ్గదనిరి. నేను దత్తతగావించికొనిన బుచ్చితిమ్మయ్య యీవాదిగాఁడు; ఆతఁడీదినముకే మరణించెను. ఈతఁడెవరో నాకు దెలియదు; యీతనికి దావా చేయుటకు హక్కు లేదు. వ్యాజ్యము చెల్లరాదు అని వాదించుటకేర్పరచిరి. వేలకొలది రూపాయల సంచులు తెగగోసి వెదజల్లిరి, నేను వచ్చెదనని తెగించి వచ్చిన కూటసాక్షికెల్లఁ గనకాభిషేకము నర్చిరి, లెఖ్ఖలు సవరించి మరణించినటుల వ్రాయించిరి; సాక్ష్యములిప్పించిరి; వాదించిరి; చేతిలోనున్న పనిగాన కల్పితే పత్త్రములు ప్రదర్శించిరి; రమణయాంబ ధనమమాత్రమే కొనివెనలెను గాని లిఖితాధారములగు కాగితము లెల్ల గోటలోనే యుండిపోయెను,

దత్తతయొడంబడికపత్త్రము లేదందురుకాని, యది కలెక్టరు కచేరీలో నకలు దాఖలయ్యెను. కాన వలనుకాలేదు, ఏకార్యమును ధనబలము, సాక్ష్యబలముపై నాధారపడి యుండును కాన ప్రభువు అధర్మవాదియైనను రమణయాంబ ధర్మపక్షమందున్నను పురుషుఁడగుట, నాల్గుచోట్లకేగి నలుగురితో మాట్లాడు స్వాతంత్ర్యము గలవాఁడగుట చేతను, రమణాంబ యింటనుండి యితరులచే నడిపింపవలసి వచ్చుట చేతను లంచములుగొన్న కూటసాక్షులెల్లరు నొక్కతీరున ప్రభుని పక్షమున నసత్యసాక్ష్యము లివ్వగా న్యాయాధికారుల కీగుట్టెమి తెలియును? లిఖితవాగ్రూపమగు నాధారములు కాంచి, రాజువాదమే నమ్మి బుచ్చితిమ్మయ్యగారి వ్యాజ్యము గొట్టివైచిరి. ఘోరకృత్యమునకొడఁబడి యీశ్వరసాక్షిగా సత్యమే తెల్పుచున్నామని గద్దెపై నెక్కి యబద్ధమాడివచ్చిన ద్రోహులెల్లరు పిదప మహామారి యావహించినటుల వెనువెంటనే యాలుబిడ్డలం బాసి యమలోకమునకు వెడలిరను ప్రతీతి కలదు. కావలసినదియును,

పంచమప్రకరణము.

అంతట రమణయాంబ తన యత్నములెల్లను ప్రతిఘటనలెల్లను విఫలములగుట కేవలము దైవయోగముకంటె వేరుకాదనియు నీదుర్యోగ మావహించియున్నంతకాలము మన కేదియు ననుకూలము కాదనియుఁ జింతించి, యింక నిటనుండరాదని దత్తపుత్త్రుని దత్తపుత్త్రికను వెంటఁగొని తనసోదరి సీతయాంబయున్న (రాజోలుచెంతనున్న) నగరమునకు వెడలి వశించియుండెను. అట్లుండగాఁ గొంతకాలమునకు దన యభిమానపుత్త్రికయగు కోటగిరి బుచ్చయమ్మ రజస్వలకాగా నాశుభవార్త పీఠికాపురమున కెటుకజేసిరి. వెంటనే శోభనకార్యమునకు బాలికం దోడ్కొని పీఠికాపురము రమ్మని ప్రభువు లేఖ పంపెను.

గృద్ధిలోనెల్ల యనునటుల నిపుడిది కొంతమేలే, తామిప్పుడైనను నాథుని నొకపరి దర్శింపవచ్చునని యుప్పొంగి రమణయాంబ సబంధు పరివారముగా బయలుదేర నిశ్చయించెను. యొక శుభదినమున వలయు సామగ్రి బండ్లపై వేయించి, సవారీలు సిద్ధపరచి, తూర్యరావములు మ్రోగుచుండ, స్త్రీపురుషులెల్లరు శుభసూచకముగా శృంగారవేష ధారులై బయలువెడల నాయత్తపడుచుండ నొక వార్తావహుఁడు గుఱ్ఱమునెక్కి మిక్కిలి జవముతోఁ దడియు బగ్గువడుచున వచ్చి, యా సన్నాహమంతయుఁ గాంచి, గుండెపగుల నేమియునంటకను నోరాడక మూర్ఛాయాసమునకుండోడు దుఃఖావేశము సహకారికాగా చైతన్య హీనుడై మతిచెడి, నేలపైబడి మూర్ఛిల్లెను. దరివారెల్లరు తత్తర పడి లేవదీసి యుపచారములు సల్పుచుండ నొక జాతనిరోయిడిలోఁ బడి యున్న లేఖంగొని రమణయాంబ కివ్వగా నదివిప్పిచూచినంత నందులో "మన పాపకర్మమున మేనల్లున కకఠాత్తుగా శూలనొప్పివచ్చి మనలం దుఃఖాబ్ధిని ముంచి, ముక్కుపచ్చలారని పశిబాలిక గొంతుగోసి మత కొంత వైధవ్యదుఃఖ మనుభవింపుమని వ్రాసి 10—3—1822 సం॥ర మున బరలోకమునకేగెను. కాన, మీరు రావలదు" అని యుండెను.

ఆపిడుగువంటి దుర్వార్త వినుటతోడనే రమణయాంబకును బాలిక తల్లిదండ్రులకును గుండె ఝల్లుమనెను; బుద్ధిచంచలించెను; దుఃఖసాగ రమున మునిగిపోయిరి; కడపటి యాశ గూడ నిట్లడుగంటెనా? పర మేశ్వరా! మాపాపకర్మమిట్లుకాలెనా? మాపై దయ మాలి పెట్టిన యిడుములు చాలక యీఘోరవిపత్తుఁగూడ దెచ్చిపెట్టితివా!" యని రమణయాంబ విలపింప బంధులెల్లరు గుండికుంది యింత నిరుత్సా హము గల్గినదే! యని శోకింపగా నగరమెల్ల నాహాకారముతో నిండి పోయెను. కర్తవ్యమేమని యెల్లరు తల్లడిల్లుచుండఁ గొందఱు

మేధాశాలురు వారల నోదార్చి అయినదేమో అయినది యిఁక గూడి రాదు; మనకర్మ మిటులున్నది. గ్రహచార మెవరు తప్పింపఁగలరు? విచారించి చేయునదేమి? యిపుడు వచ్చిపడిన యవస్థకంటె నింకొక యవస్థఁగూర్చి యెక్కువ విచారింపవలసి యున్నది. మనము అచట లేనపుడీఘోరము జరిగినది. రాజు మేనల్లునకిచ్చిన కిర్లంపూడి సంస్థా నము మఱల నాక్రమించి, స్వాధీనపరచుకొనును. మనమిచ్చట నింత దూరమున నుండి చేయునదేమియు లేదు. యీయనాథబాలిక జీవనో పాధికిఁ గూడ భంగము వాటిల్లగలదు. కావునఁ బయనము మానక వెంటనే మనలోఁ గొందరము బయలుదేరి బాలికంగొని కాకినాడలో గలెక్టరుకిం జూపి యవస్థ నెఱిగించి, జీవనాధార మేర్పరుపుమని వేడు కొనవలయును" అని తెల్పగా నాయోచన మన్నించి, గొంత సామగ్రి యచట వదిలివైచి సముచిత పరివారముతో రమణయాంబ వెంటనే బయలుదేరి యీదుఃఖముతో నొకచోటఁబడియుండక యూరూరుదిరుగ దలసిన గతికూడఁ బట్టెనా? యని చింతింపుచు కాకినాడ కేగి యచట నొకచోట వసించెను. ఆమెసోదరులును మఱియు బుచ్చెయాంబను దోడ్కొని కలక్టరును సందర్శించి గాథయంతయు వివరముగా నివేదింప నాబాలిక కంతచిన్నతనమున నే యేలపెండ్లిచేసిరని? యాక్షేపించి మగని మోముఁగని యాబాలవితతుంపు సౌఖ్యమునకే కాక జీవనో పాధికింగూడ హానిగల్గినందుకై వగచి, జాలినొంది, యావచ్ఛక్తియు వినియోగించి యుపకార మొనర్చెదను, ఇచటవసింపుడని తెల్పి మున్ను జరిగిన లిఖితపత్రము అన్వేషింపవాజ్ఞయొసఁగి పనిసేయబూనినంతలో కోటగిరి నీలాద్రిరావు బాలభార్యయగు బుచ్చెయమ్మపేర రహస్యము గా వ్రాసియిచ్చిన మరణశాసనము (8—3—1822) గలది కలక్టరుకి జేరెను. ఆది యాధారపఱుచుకొని కిర్లంపూడి ముఠా కోటగిరి బుచ్చె

యమ్మపేర నమోదుచేసి యామె దానికి వారసురాలని తీర్మానించెను, కాని నీలాద్రిరాయప్రభువు ఈలోపుననే కిర్లంపూడి నాక్రమించి రైతులకు నోటీసులిచ్చి వీరికి స్వాధీనపడకుండునటులఁ గట్టుదిట్టములు సేయగా ముష్కరబలమున దౌర్జన్యమున దానిని మరల నాక్రమింపఁ బూనుచో ప్రభుత్వమువారివలన గొప్పచిక్కు రాగలదని యా యత్నము మాని, సక్రమమార్గమున దానినిరాబట్టవలయునని నిశ్చయించిరి. రమణయాంబ నాటనుండియు బంధుపరివారముతో గోరసలోనే వసించెను, అంతట బుచ్చయాంబ తండ్రి తన నగరము ముతాషైరుణముఁ దెచ్చి నీలాద్రిరాయునిపై కిర్లంపూడిని గుఱించి నె 34—1924 సం॥ర ము గల వ్యాజ్యము దాఖలుచేసెను. ఇది వాయిదాలఁబడుచు జర్యవసానము తేలకయుండెను. ఈలోపున నొక విచిత్రగాథ జరిగియుండెను. ఏమనగా నీలాద్రిరాయభూపతికి రెండవభార్యయగు భావాంబయందు 1822 మొదలు 1925 మధ్య నొక కుమార్తెయు నిర్వురుకుమారులును గల్గిరి; వారికే అమ్మాయితల్లియను లక్ష్మీవెంకాంబ, సూర్యారావు (గంగాధరరామారావుగారి తండ్రి) కుమారమహీపతిరావు (శ్రీ చెల్లయాంబగారిమామ) అనిపేరు, వారు దినదినాభివృద్ధినొందుచు వెలయుచుండిరి. వారి క్షేమాభివృద్ధికై రాజు అనేకపుణ్యకార్యములుచేయుచు దానధర్మాదులు చేయుచు తటాకారామ ప్రతిష్టలుచేయుచు నొక దినమున సభాసీనుఁడై బిడ్డల భావిశ్రేయోభివృద్ధికై యింక నేమేమి చేయవలసియున్నవని ప్రశ్నింపగా నచటివారెల్లరుఁ దమతమ బుద్ధికిం దోచినటుల నెవ్వితూ తెల్పిరి; కాని, పల్యాల గంగారామయ్య యను గృహస్థు లేచి, దేవా తాము మన్నింపుచో నొక విన్నపము జేసెదను తమ ప్రథమ పట్టపుదేవిగారు స్త్రీస్వభావమగు మానవలీలక్షణమున వెడలిపోయిరి. కాని వియోగభరమున మిగుల గృశింపుచున్నారు.

ఆమె తమ పని కనుమతింపకపోవుట తప్ప చేసినయపరాధ మేమియు లేదు. ఆమె యుత్తమవంశజ. పతివ్రతాశిరోమణి, నిష్కళంకవర్తన ఆమె మనసా శోకించునెడలఁ దామెన్ని ధర్మకార్యము లొనర్చినను ఫలప్రదములు కావు, తామామెను రావించి యేలుకొనుచో సర్వశ్రేయములు చేకూరును, అని తెలుపగా నా వేళావిశేషమున నాతని మాటలు మనసునకు బాగుగా నాటినందున నిది మంచియోచనయే యటులే కావించెదమని చెప్పి, గతమనస్పర్థలన్నియు మరచి మీ పరివారముతో వచ్చి కోటలో వసింపుడు దినముల సామాన్యముచే నట్టి వృథాకలతలు సంభవించినవి'' అని యొక లేఖవ్రాయించి రమణయాంబకుఁబంపించెను. రమణయాంబ యంతమాత్రముననే యుప్పొంగి యుబలాటపడక, యింతకాలమునుండి మనోమలికితములుగలిగి హోరాహోరీనిఁ బోరి యెవరికి వారైనపుడు తాము స్వయముగా వచ్చి నన్ను దోడ్కొనివెడలక యీ లేఖవ్రాయుటేమిటి? యింతమాత్రమున వెడలరాదు; లోకువైపోవు'' ననిపల్కెను. కాని, యామెసోదరులు మేనల్లురు మొదలగువారు అనేక హితోపదేశములొనర్చి, పురుషులగువారేమి చేసిననుఁ జెల్లును. స్త్రీలకు వారితో బింతము చెల్లదు, తలవని తలంపుగా నెటులో బుద్ధిమరలి మిమ్మురమ్మనినపుడు బింకమూని వెడలకున్నచో నింద మీపైనుండును కావున, సందియపడక తప్పక వెడలవలయు'' నని ప్రోత్సాహపరచి ప్రయాణము నిశ్చయింపఁజేసిరి.

ఈవార్త యొకరినోట నింకొకరికి దెలిసి పురమెల్ల వ్యాపింపగా భావయాంబ పరిచారికలు విని తమదేవితో నివేదించిరి. ఆమె యీసంగతి వినగానే యడలి చింతించి, నిట్టూర్పునిగిడించి, అకటా! యేమి! యీవింతచర్య! రాజు సర్వము నెఱింగియు మున్ను జరిగినవెల్ల మఱచి, మరల జెడగ్గారింబడి, యెట్టు లామెను రావింప నొడంబడెను? నాకు

నాకంతయు దెలుపలేదే. పురుషుల చంచలచిత్తత కిక్కడనే ప్రమాణ మగుచున్నదే? మాకిఁక కెటులఁబోనగును? ఆమెను బాసి నన్నుఁ బెండ్లాడెను, మఱల నామె దెచ్చి నన్ను వెడలగొట్టునా యేమి? లేకున్న నేమిజేయవలెనని తలంచెను? అగాధములోఁ బడుటకంటె నావంతయు సౌఖ్యమబ్బదు.'' అని వివిధరీతులఁ దలపోయుచు నాహార విహారములు మాని శయ్యాపైఁ బండియుండెను. అంత వెంపటి శేష యను ప్రియదాసి వెడలి తల్లీ! ప్రాణము సమర్పించి కార్యముచేయగల నావంటి దాసియుండగా నిటులఁగుందనేల? యిపుడేమి వచ్చినది? ఆజ్ఞ యగుచో నెద్దియో పన్నాగము గావించి యామెరాక మాన్పించెదను ఇదియెంత? మనచేతులో నట్టిసమర్థులగు లౌకికులున్నారు'' అని ధైర్య బోధగావించెను. రాణి నివ్వెరపడి ''చెలీ యెంత వెఱ్ఱివే! యంతయు సంసిద్ధమై ఆమె రానున్నదట, కోట నుస్తాబుగావించుచుండెనట. యింక నెట్లుఆగును? నీవెట్లుఅడ్డుపెట్టగలవు? ఇంతే; యికనాగతి. నేటితో సరి. ''అని పల్కెను. అమ్మా యిదియంతయుఁ దమకేందుకు? అటుల నధైర్యపడకుడు. అది నాచేతిలోనిపని నేను గడియలో తారుమారు చేయగలను. కొంచెము ఆశ పెట్టవలెను అనగా 'ఓసీ నాకేమియు నమ్మకములేదు. నిజముగా నిదియే కొనసాగుచో గనకాభిషేక మొనర్చెదను. ముందిది చేకొని నీయిష్టానుసారము యత్నింపుము.'' అని యొక కట్టుకాసులపేరు కంఠమునుండి తీసి దానియొడిలో వైచెను. తక్షణమే యాదాసి తనయింటికి వెడలి సంస్థానమునఁ బనిచేయుచున్న ఓలేటి రామన్నాఖ్యుని నిలుచున్నపాళముగా రమ్మని వార్తపంపగా మంచి కపటతంత్రవేత్తయు ఘటనా విఘటనా విశారదుఁడు నగు నాతఁడు వెడలి; యేమి? యింతతొందరపని? అని యడిగెను, అగాధ యంతయుఁ దెల్పి యెద్దియైనను నుపాయ మాలోచించి యిది చెడిపోవు మార్గము గనిపెట్టుము, ఇదిగో! మనభాగ్యము ఇంకనుఁ బండునని తెల్ప

నాతఁడు కొంతసేపు కండ్లుమూసి, యెద్దియో యోచించి, సరే కుదిరినది.'' అని యొక లేఖవ్రాసి మంచి విశ్వాసపాత్రుడగు సేవకు నొకనిం బిలిచి ''ఈలేఖ బహు రహస్యముగా గోరన వట్టుకొనివెళ్ళి రమణయాంబ ముఖ్యదాసి చేతికిచ్చి యామెకందునట్లు చేయుము అదేమో పరమనుష్యులకెవ్వరికిఁ దెలియరాదు మన ప్రాణముపోవును సుమీ!'' యని పల్కి యిచ్చివైచెను. ఆ సేవకుఁడు వెంటనే పర్వేతమ్మన వెడలి యాలేఖ నందివ్వగా వారది విప్పిచూడ నందిట్లుండెను,

దేవీ! ప్రభువువారు తమ్మును కోటలోనికి రమ్మని ప్రియలేఖ పంపగా నాయనకుఁ గల్గిన యయూచిత కరుణాకటాక్షమునకు సంతసించి తాము సర్వసామగ్రులతో సకలపరివారముతో వేంచేయ నమకట్టి యున్నటుల నాకుఁ దెలియవచ్చినది. విశ్వాసపాత్రుఁడను క్షేమాభిలాభిలాషిని నౌటవలన యథాస్థితి యెఱింగియు నూరకయుండుట రాజద్రోహమని తలఁచి యభిమానవశమున వ్రాసినాడను. యీలేఖసంగతి బ్రహ్మకుఁ దెలియరాదు, ఎంతవిద్యావివేకవతులైనను దాము స్త్రీలగుటవలన కఠినహృదయులై యుండజాలరు. దూరాలోచనచేయకఁ జట్టున త్వరపడుదురు. పాపము! అమాయకలగు తాము కపటతంత్రము పన్నాగము లెటులుండునో యెఱుఁగరు; మీరు లేఖలోని దయ నిజమని నమ్మి కాదలఁచి యున్నారు. తాము సర్వసామగ్రులతోఁ గోటలో బ్రవేశింపుచో నవియెల్ల భద్రపరచినటులనటించి మిమ్ముసాగనంపుటకై యెత్తుబడిజరిగినది ఇది పరమరహస్యము; భావయూంబ సాధారణస్త్రీ కాదు; సవతింగాంచి సహింపగల్గునా? సంతానవతినని, సర్వరాజ్యముఁ దనదేయని గర్వించి విఱ్ఱవీగుచు స్వాతిశయమునన్నది; ఆమెకుఁ దమను నెటులఁబొసగును! తమరు పింగుల ప్రక్కవంపుతోఁ బడి యుండవలసివచ్చును. మీరు రావలదని నేనను; మీరు

ఎల్లరుఁగలసి సుఖముగానుండుట సంతోషదాయకమే: కాని యది తుద నెగ్గుట యసాధ్యమేమో తమకును రాజునకును నిష్కల్మష సఖ్యము కుదిరి, గతస్పర్థలెల్ల మాటుపడినపిదప సర్వసామగ్రులు తెప్పించ వచ్చును. కాని ముందు తామొకరే యుచితవస్తు వస్త్రాదులతో వచ్చుట శ్రేయమని వ్రాసినాను, లేనిచో మోసమువచ్చును. అని యున్నది. వారెల్లరు నదిఁగాంచి యాశ్చర్యపడి యాతని మహోపకార మునకు సంతసించి యటులే గావింపనిశ్చయించి, ఆవార్త దెలిపిరి. ఇది వఱకు జరిగియున్న సంగతులంబట్టి యీవ్రాసిన సంగతులు సరిగా నత్తియుండుటవల్ల రమణాంబనందియపడుటకుపూర్తిగానాధారమైనది.

రమణాంబ వచ్చెదననిపంపిన అంగీకార వార్త విని ప్రభువు సంతసించి యెంత విఖ్యాతకరములగు మహత్కార్యము లొనర్చిననుఁ దనకుఁగల్గిన యపవాదము బాయక యున్నది, నేటితో నది పోవుం గదా! యని యానందింపుచు స్వస్థచిత్తుఁడై కూర్చుని యుండగా నోలేటి రామన్నగారు మఱల ప్రభుదర్శనమునకేగి నిలువంబడెను, రాజా యనంగాంచి రామన్నగారూ యేమివిశేషములు? పెద్దజనానావారుమాపై గోపమువిడిచి మఱల గోటలోనికి వచ్చుచున్నారు. మేమురమ్మన్నాము ఈశుభవార్త మీకు తెలిసినదా? యని ప్రశ్నింపగా నాతఁడు చేతు లుమోడ్చి యేమియు నెఱుఁగనటుల నటించి ,,దేవా! చిత్తము, నేఁడే తెలిసినది. వినినవారెల్లరు పరమానందమునొందుచున్నారు, తామెన్ని సత్కార్యములొనర్చినను నామెను విడనాడిరను కళంకము మాయ కున్నది. నేటితో నది తొలగుటయుఁ, దామెల్లరుఁ గలిసికొని సుఖ సంతసములతో నుండుటయు, మావంటి యాశ్రితుల భాగ్యముకాదా? అవశ్యము రాదగ్గదే. దినముల సామాన్యమువలన నట్టి గృహకలంబ ములు వచ్చును; మఱలఁదొలగును; కాకున్నచో, తమకు బహిః ప్రాణమగు సామెతో వైరమేలవచ్చును! ఇప్పటికైన మంచిపనిజరిగినది,

అని ముఖస్తుతిగావించెను. రాజు 'యేమగునో చూతము యిటురండు.' అని చెవిలో నేమియో చెప్పెను. రామన్నగారు యది యాలకించి తల పైకెత్తి యోచించి, కొంతసేపటికి ,,అంతపని రాఁగూడదు. కాని, గ్రామములో ననేకులకు సందేహమిదియే. నేను చెప్పుటేల ? యని మిన్నకున్నాఁడను. అయితే! యిప్పుడానాటి వస్తువస్త్రాదులలో నెన్ని వ్యయమాయెనో యెన్నియున్నవో మనకు గుట్టు తెలియదు. ఉన్న వేవో వెంటఁగొని వచ్చునో లేదో యది యిటుండ నచ్చినన్నాళ్ళుండి నచ్చకున్నచో నేదో గాథ పెంచి ముందువలె వెడలిపోవునేమో అనియే యెల్లరకు ననుమానము. ఆమె ఊరకే యొకచోట గూర్చుని యుండరు. తనయింట నుండుడని పంతగించును. చిన్నరాణీవారు అటు లుండుటకు సమ్మతింపరు. వీరిద్దరిమధ్యఁ దమరు నలుగుడి యెక్కువై యస్థిమిత మొదవునేమో! వారిద్దరిని సంతరించికొనవలసిన నైపుణ్యము తమదే అనెను. రాజు పకపకన నవ్వి నిజమే, యెటులో సమాధానపర చెదము; కాని వ్యవహారిక గాథలంగూర్చి యోచింపుము అనెను. దేవా! ఇప్పుడు వెనుక గొయ్యి ముందు నుయ్యి అను సామెత నాకు వచ్చినది. యెఱిఁగియున్న దేదో తెలుపక మానుచో స్వామిద్రోహి నగుదును. తెల్పుచో నింతకాలమునకుఁ దమకు చేకూరనున్న దాంపత్యసంఘటనా యోగమున కేమైన విఘ్నము గల్గుచోఁ గలకాలము నిందాస్పదుడను కావలసివచ్చును. అయిననుఁ దమ కట్టిచిక్కులురాకుండు తెరవు చూడ వచ్చును. ఆమె సామాగ్రి తెచ్చునేని సంతయు గోటలోఁ జేర్చుటకు ముందు నొకజాబితా వేయించి వారి సంతకముతో నివియే తెచ్చినవని యొక కాకితము తమయొద్ద నుంచుచో నేమియుఁ బ్రోవయుండదు. ,,తప్పే అంటున్నారేమి మీకేమైన సందేహముతోచిందాయేమి? అని రాజు ప్రశ్నించెను. రూఢియగు నిజవర మానము నాకేమి తెలియును

గోరస రాణీగారు వచ్చెదరనియు, ప్రస్తుత మొక్కరే కట్టు బట్టలతో వచ్చి, సంగతి సందర్భములుచూచి తరువాత తెప్పించెదరని బాజారున నెవరో ప్రస్తాపించుచున్నారు, తమ యన్నవస్త్రములు తిను విశ్వాసి నగుటవల్ల నొకటి మనవిచేయుచున్నాను. రసీమమాత్రము ముఖ్యము. యెందుకైనా మంచితోబాటు చెడ్డయు యోచింపవలెను. తమకుఁ దమకు నూరేండ్లకు ననుపొందిక కుదరవలసినదే మేమదే కోరుదుము. కాని స్త్రీలలో వారిలోవారి కేదైనా పొరసూపుళ్ళు వచ్చి యామె మేటిల వెడలిపోవఁదలఁచుచుచో మున్నువలె నామెవియుఁ, గానివియు, గ్రుచ్చి చుట్టబెట్టి దొర్లించికొనఁబూనునేమో? అపుడు వృథాప్రయాస గల్గును. తాము బలముఁజూపి, యాటంకపరుచుచో నామె సోదరు లసహాయశూరులు, కత్తి దీసి మీద కురుకుదురు, యెవరివేవో యెవరు చెప్పగలరు? ఒకవేళ తా మాపగల్గినను. ''ఇదిగో కపటమున నన్ను రావించి పూర్వపుపగ మనసునఁ బెట్టుకొని నాసర్వస్వము లాగికొని నన్ను వెడలగొట్టుచున్నారని'' గొప్పగోలచేయును. అపుడు తమ రూరకున్నచో నింట్లో సాధింపు, ద్రవ్యనష్టము. పోమనకుచో నంతకంటె నప్రతిష్ట; యొకచో ప్రాణఘాత రావచ్చును. కాన, వస్తువుల లెక్క వేయించుట యవసరమని మాత్రమే మనవిచేయుచున్నాను. ఆమె నాదరింపక యేలాగున్నా తప్పదు, మాట అన్నారు. తిరుగరాదు. ఏమీ రాగూడదు. వ్యవహారపు కట్టుదిట్టమునకై మనవిచేసినాను. అని సెలవు తీసికొని వెడలిపోయెను.

నీలాద్రిరావు ''మంచి లోక్యవేత్తవు మంచిమాటయే తెల్పినారు'' అని సంతసించి కొలువుకూటమున కేగెను, ఆనాడే సాయంత్రము మూరు గంటలగుసరికి రమణీయాంబ సవారీలు గోరసనుండి వచ్చి కోటబైట నిలిచెను. ఆమె పరిజనుఁ డొకఁడు లోనికేగి వార్త ప్రభున కందించెను.

వెంటనే కొందఱు భటులను నుద్యోగులను పంపి, లోపలకు రావించి వారికిఁగల సమస్త సామాగ్రిలు పైనముగా లెక్కవ్రాసి, ఫెహరస్తు వైచి వారి చేవ్రాలు గైకొనుమని యానతిచ్చెను. వారు రాజాజ్ఞానుసారము వెడలి ''అమ్మా! సవారీలతో గోట యావరణలోనికి రండు కాని రాణివాసమునఁ బ్రవేసించుటకు ముందు తమరు తెచ్చిన యావత్తుసామాగ్రియు వివరముగా లెక్కవ్రాయుమనిరి అని తెల్పగా ''మేము సామాగ్రి యేమియుఁ దేలేదు, మే మొక్కరమే కట్టుబట్టలతో వచ్చినారము, లోన బ్రవేశించి క్రమముగాఁ దెప్పించెదము, ముందుగా సామగ్రి ప్రమేయ మేమివచ్చినది? అని యడిగిరి. అలాగాచో వెడలి ప్రభునికెఱిగించి వచ్చెదమనిచెప్పి యామాటలు రాజుతో విన్నవించిరి. అది యాలకించి యాతఁడు మండిపడి యేమిది? యీకపట నటన! యింకను మానలేదా? సామాగ్రియంతయుఁ దెచ్చి పద్దువేసిననే కాని లోనికి రారాదు, అంతవఱకు వెలుపలి యిండ్లలో వసింపుడని వార్త బంపెను. రమణయాంబ యాసంగతి యాలకించి యాగ్రహపరవశయై ఉన్నవారి నుఁడనివ్వక మమ్ము రమ్మనుట యవమాన పరుచుటకా? మేమడుగు పెట్టకుండగనే మాసామాగ్రిలమాట యడుగుట కపట సంకల్పము, గాక యేమి? చాలుచాలును బాగుగానే మేలుకొన్నారము. రామన్నగారి యుపకారమున మన మానప్రాణములు దక్కినవి, సవారీలు వెనుకకు మరల్చుడు'' అని వెడలిపోయె రామన్నను పొగడి గొప్ప బహుమాన మొనర్చెను, యేమి జరుగునో యని యడలుచున్న భూషయాంబ యీవార్త యాలించి మిగులసంతసించి మనకు గొప్ప ముప్పు దప్పించెనని వేలకొలది ద్రవ్యము భూషణము లిచ్చెను, నీలాద్రిరాయ ప్రభువును గొప్ప తంత్రము బయటకు దీసి సుసమయములో నెఱుక పఱిచి బాగుగా ప్రభువిశ్వాసము జూపి రామన్న యుపాయమువారించె

నేస్థిరమగు వసతియు నేర్పరచనైతిని. మీ అయ్యకిచ్చినది కూడా ఋణములక్రింద పోయెను. మన కందరకుఁ గిర్లంపూడి యాధారమై యున్నది. దీనికిఁగూడ నేదైనను భంగము వాటిల్లుచో మన మందరము గంగాప్రవేశము గావలసివచ్చును. కావున నాయొంటి నగలెల్ల నమ్మి నీకు యిచ్చెదను, వలయునంత ధనముఁ జేకొని నీ యిష్టానుసారము వ్యవహరించికొనుము. అన్నయ్య నలుగురిలో తిరుగదగిన పురుషుఁడు. అతని కర్మఫలమువలన సింహాసనాధిపతి కావలసిన యోగము భగ్నమై పోయినది. నిరాధారుఁడుగా నుండ గాంచి యూరకుండుట యుచితము గాదు. కావున గావలసినంత మొత్తము నావల్లఁ బుచ్చుకొని సంస్థాన మాతనిపేర క్రయపత్రమువ్రాసి యిమ్ము. అతఁడు నీ కన్యుఁడు కాఁడు. గదా, నామకా వ్యవహారిక గాథలు రాకుండుట కతనిపేర నుండును. కాని పెత్తనమంతయు నీదె. నేను నీకిచ్చిన డబ్బు వ్యయపెట్టుకొని తిననక్కరలేదు. నీకు నీపరివారమునకుఁ దగిన విత్తము సంస్థానాదాయము నుండియే నీకు నెలనెల కిప్పించెదను, అని యనేక విధముల బోధించి, యామె నొడంబరచి కిర్లంపూడి వ్యాజ్యపు వ్యయములకై చేసిన ఋణ తీర్మానము కొఱకు పుచ్చుకొన్నట్లుగా నామె చేత (రు 29174-8-9) లకు రావు బుచ్చితమ్మయ్యగారికి (అనగా నీలాద్రి రాయుని దత్తపుత్రుఁడై కాఁడని చెప్పఁబడిన యాతడు) 3-10-1838 లో నెగ్రిమెంటు వ్రాయించి ఖర్చులకై పీఠికాపురపు కోటపైకి జప్తులు వారంట్లు నడిపించి సొమ్మురాబట్టి 30-8-1842 సం॥న క్రయపత్రము వ్రాయించి యిప్పించెను. అది 6—9—42 లో నాయనపేర నమోదు కాబడెను. అపుడాహా! ఏమి' యీామెయభిమానము! చెల్లెలి కుమారుని సంస్థానప్రభువుగాఁ జేయనెంచగా గాలకర్మవశమున నడ చేఁజిక్కియు జారిపోవగా. నీ యోగ-మిట్లున్నది, నే నేమి చేయుదును! నీ యింటికి

నీవు పొమ్ము అని విడనాడక అంతమువఱకు నాతని పక్షమునఁ బోరాడి ధనము వ్యయపెట్టి కార్యకాంక్షయున్నను విసకక యోర్చి యుండి తుదకీవిధముగా నాతని నొక సంస్థానాధిపతిగా నొనర్చి మహాపుణ్యము గట్టుకొనెను. ఆమె మేధయు, కార్యజ్ఞతయు బంధువత్సాభిమానమును ననమానములు. భళీ! ఏమిధన్యురాలు' అని ప్రజలెల్లరు వేనోళ్లఁ బొగడదొడఁగిరి. అంతతో నూరుకొనక, నాటివఱకు నవివాహితుఁడుగా నుండవలసివచ్చిన యాతనికి బరిణయముగావించఁదలఁచి తన రెండవసోదరులగు పెదనారయ్యగారి కుమార్తెయగు (అనగా మేనకోడలు) *శ్రీ బుచ్చిసీతయాంబను మాటలాడి తన యాభరణములిచ్చి దివ్యవైభవముగా వివాహము గావించెను. ఈ పుణ్యదంపతులే కిర్లంపూడి బుచ్చితమ్మయ్యగారు బుచ్చిసీతయ్యమ్మగారు అను విఖ్యాతదంపతులు. వీరికి వరుసగా—

1 కుమార్తె వెంకటరమణయ్యమ్మ (స్వనామధేయ)
2 కుమారుడు నీలాద్రిరావు (నీలాద్రిరాయప్రభుని పేరు కోటగిరి నీలాద్రిరాయుని పేరు కలిసి వచ్చినది)
3 వెంకయ్యమ్మ కుమార్తె
4 సూర్యారావు కుమారుడు
5 వెంకట భావయాంబ కుమార్తెయు జన్మించిరి.

ఇట్టుల రమణయాంబ కొడుకు కోడలు కాపురము చేయుచుండఁగా నేత్రానందకరముగాఁ గాంచుచు మనుమలు మనుమరాండ్రుగలుగగా వారి ముద్దుముచ్చటలఁ గాంచుచు వెనుకటి దుఃఖమునంతయు మరచి హాయిగా నుండుటయేకాక పెదమనుమరాలగు వెంకటరమణయమ్మను నూజవీడు అప్పారావుగారికిని రెండవయామె వెంకయ్యమ్మను పెద

*ఈమె నేటి ఉండూరు ప్రకాశరాయునింగారి తండ్రిగారికి మేనయత్త

తమ్ముని మనుమడగు ఇనుగంటి వెంకట నరసింహారాయనిం గారికిని మూడవయామె భావయ్యమ్మను చిన తమ్ముని మనుమడగు చిన సూరయ్యగారికిని నిచ్చి వివాహములు చేయించి నేత్రోత్సవముగా శుభములు శోభనములు గాంచుచుండెను. పూర్వవైరము మరచి తన పెద్దమేనకోడలును పిఠాపురమున సవతికుమారుడు సూర్యారాయ ప్రభువునకు ద్వితీయవివాహమున నిప్పించి నిర్విచారముగా గొంత కాలము గడపెను.

కాని మానవుని జీవిత మొక్కలీల నెప్పుడును సుఖసంతసములతో గడవక మధ్య ననేక కష్టములతో విచారములతోఁ దారుమారగుచుండుట ప్రకృతిసిద్ధము కావున రమణయాంబకు నొకగొప్ప దుఃఖము సంభవించెను. ఏమనగా తన దత్తపుత్రుఁడగు బుచ్చితమ్మయ్యప్రభువు సంస్థానము వహించినపిదప పదునాలుగు సంవత్సరములు చక్కగా కిర్లంపూడి పరిపాలించి, కొడుకుల గూతుండ్లఁ గని వ్యాధిపీడితుడై 30—10—1857 సం॥ రమున పరంపదించెను. తాము పెంచిన మొక్క వృక్షమై ఫలవంతమై కాయుచు బూయుచుఁ దన కండ్లయెదుట నశించుటవలె గల్గిన యాయన మృతి రమణయాంబ కతిదుఃఖావహమనుటకు సందియము లేదు.

ఆయన కుమారుడు సూర్యారావు బాలుడగుటవలన సంస్థానము 1—3—58 కోర్టు ఆఫ్ వార్డ్సు పాలనమున నుంచబడెను. కాని దౌర్భాగ్యవశమున నాబాలుడు ప్రాయము వచ్చి సంస్థానము వహింపక (21—12—1860) సం॥ రమున వంశమున కొక్కడే బాలుడయ్యు రావు బుచ్చితమ్మయ్య ప్రభుని వంశము పురుషసంతతి హీనముగావించి మరణించెను. అందువలన సంస్థానపాలన బాధ్యత ప్రభుత్వము వారు వదిలివైచి మఱల నాతని తల్లియగు బుచ్చిసీతయ్యాంబకు నప్పగించి 26—6—1862 వెడలిపోయిరి. అది ఆమె పేరున 5—6—62 లో పమోదమయ్యెను.

వెంకటరమణాంబ తన దత్తపుత్రుఁడగు బుచ్చితమ్మయ్యగారి మరణము నాటినుండియు బెంగపెట్టుకొని యామనుమనిపైననను వంశోద్ధారకుఁడై వర్ధిల్లుననునాశ యింకను వ్రేలాడగా గొంతధైర్యము వహించి ప్రాణములు నిలువఁబెట్టుకొనుచు భావిదశను నిరీక్షింపుచుండగా నా పసిబాలుఁ డొక్కఁడునుఁ గూడ మరణించుటవలన గొప్ప దుఃఖమున మునిగి పరమేశ్వరా! నేటితో మా వంశము పురుషసంతతి శూన్యము గావించితివా! యనియొక నిట్టూర్పువిడిచి యైహికవిరాగిణియై, శల్యావశిష్టయై జీవితము గడుపుచు నీశ్వరాజ్ఞకై యెదురుచూచుచు నెటులో విధివ్రాతబలమున నాలేండ్లుజీవించి యంతట నాయుఃపరిమాణము సమాప్తము కాగా నప్పటి కింకను జీవించియున్న కోటగిరి బుచ్చెయ్యామ్మను (అభిమానపుత్రిక) బుచ్చిసీతయ్యామ్మను (కోడలు) మనుమరాండ్రను సోదర బంధువర్గమును సేవకజనమునుఁ బాసి 1866 సం॥రమున నొక దినమున శాశ్వతలోకమునకుం దరలెను.

1796 సం॥రమున గోరసగ్రామములో నావిర్భవించిన రమణాంబ భౌతిక శరీరము 70 సంవత్సరములు ప్రపంచరంగమున నటించి కిర్లంపూడి గ్రామమున మహాప్రకృతిలో లీనమయ్యెను. యశోకాయము మాత్రము ప్రతివారియెదుట ప్రత్యక్షమగుచుండెను. రావువారి వంశమునకు మూలపురుషుఁడగు భేతాళరావు కళ్యాణగిరినుండి యీప్రాంతమునకు వచ్చినది మొదలుగా నేటివఱకు వ్రాయఁబడిన వారి చరిత్రయందు వీరివంశములో పట్టపుదేవులలో నిట్టి ప్రయోజకురాలు కార్యనిర్వాహకురాలు నున్నటులఁ గాన్పింపదు. ఇది యటుండ నీమె గొప్ప భగవద్భక్తురాలు. భర్త జీవించియున్న కాలమునుండియే నిత్యస్నానము, దైవపూజ. నిరామిషభోజనము చేయుచు నాయన మృతిజెందినపిదప వైష్ణవభోజనము, పురాణశ్రవణము, రాత్రులందు ఫలహారము మొదలగు నియమములు గల్గి వర్తించుచుండెను. బంధుమర్యాద, ఆశ్రితపక్షపాతము నామె నోము. పరోపకారమామెకు నిత్యకృత్యము. యేవిషయమై యెవరువచ్చి యాచించినను వలయు ధన ధాన్య వస్త్రాదు లిప్పించి వారలను సంతోషస్వాంతులం జేసి పంపుచుండెను.

ఏటివంచలయం దనేక యారామములు వేయించి యేఋతువునం దే ఫలశాకములు ఫలించునో యవియెల్లఁ దెప్పించి తన సంస్థానములోని దాసదాసీజనమునకు నుద్యోగులకు గ్రామవాసులకుఁ బంచిపెట్టుచుండెను. పదమటియావులను నసంఖ్యాకములుగాఁ గొని తెప్పించి పోషించి వాని పాలు పసిపిల్లలకుఁ బోయింపుచు మజ్జిగ సమస్త పరివారజనులకు బంపునటుల నేర్పాటుచేయించెను. ఆమెకు కృషికులయం దభిమాన మన్నిటికంటెఁ గడు హెచ్చు. ఆవులం బోషించిపాడి సమృద్ధి నొందునటుల రైతుల నభివృద్ధిపరచి, పంటఫలిత మనుభవింపవలెనని యామె మతము. తనవలన జీతములం గొనువారిని సేవకులని బానిసలని నిరసింపక బాధకములగుపనులు చెప్పక ప్రతివారిని జీవితాంతము వఱకుఁ బోషించుటయేకాక పారంపర్యంతముగా జీవనోపాధు లొసగుచుండు నేర్పాటుగావించెను. పరివారజనులెల్లరు దన కుటుంబములోనివారని సంస్థానదాయమున భాగస్వాము లని భావించు నంత యభిమానముగల్గియుండెను. పెక్కండ్రకు శాశ్వత భూవసతులిచ్చెను.

కుమారునకు సంస్థానాధికారపాలనమునయు నొప్పజెప్పినను రమణయ్యాంబ కెరిగించి యామె యనుజ్ఞఁబడయక యొక కార్యమునను స్వతంత్రించి ఆయన చేయలేదు. కోడలుగూడ నామె నత్తయనుకొనక తల్లియనియే భావించి భయభక్తులతోఁ మెలగుచు నడుగులకు మడుగులొత్తుచుఁ గనుసన్నలఁ మెలగుచుండెడిది.

రమణాంబ జీవితకాలమున కిర్లంపూడి సంస్థానము మంచి పాడిపంటలతో ధనధాన్యసమృద్ధితో వెలయుచుండెను. ఏటికాలువయొడ్డున నిర్మాణమైనట్టియు చుట్టును కొలనులతోడను ఫలవృక్షములతోను పూలతోటలతోను నావరింపఁబడి కడు మనోహరమై యొప్పు దివ్యసౌధము కిలకిలలాడుచు నిత్యకళ్యాణములతోఁ బచ్చతోరణములతోఁ నొప్పుచు నద్భుతశోభావహమై విరాజిల్లుచుండెను- పూటపూట కొక

ఇట్టి ధర్మాత్మురాలు నేడు లక్ష్మీనర్సాపురమున వశించు శ్రీరాజా చెల్లయాంబాదేవిగారొక్కరే యీవంశమున నట్టివారు గాన్పించుచున్నారు.

వింతదుస్తులం దాల్చుచు సువర్ణభూషణములొడలెల్ల మెరయుచుండ నంతఃపురమునకు బారుబారులుగా వెడలుచు వచ్చుచుండు పరిచారికలు దేవగంధర్వ భామినులను స్మరణకు దెచ్చుచు చూపరులకు నేత్రోత్సవ మొనర్చుచుండిరి. యొకనాటి కాలమున నట్టిమహోన్నతస్థితినొందిన కిర్లంపూడిభవనప్రాంతముయొక్క నేటి దీనావస్థ గాంచువారి కంట నశ్రులు రాక మానవు.

శ్రీ రమణయ్యాంబయొక్క సోదరీమణుల వృత్తాంతము మొదట జూపబడినది. కాని సోదరుల విషయ మచట వివరింపబడలేదు. కావున గొంచెము సంక్షేపముగా నిచట సూచింపుచున్నాను

రమణయ్యమ్మ తండ్రియగు పెద్దచిన్నారాయినింగారికి 1 నరసయ్యగారు 2 పెదసూరయ్యగారు 3 చినసూరయ్యగారు 4 వెంకటరాయినింగారు 5 తమ్మయ్యగారు అను నైదుగురు కుమారులు గల్గిరి, వీరిలో 3, 4, 5, సంఖ్యలవారు నిస్సంతుగాఁజనిపోయిరి. కావున వారిని విడిచి కడమ 1, 2, సంఖ్యలవారి వృత్తాంతము వ్రాయుచున్నాను.

1 వంశము.

నరసయ్యగారు—ఈయనకు చిన చిన్నారాయినింగారు 2 వెంకయ్యమ్మ అను కుమార్తెయుఁ గల్గిరి. ఈమెను ప్రస్తుత పీఠికాపుర ప్రభుని తాతగారగు సూర్యారావుగారికి రెండవవివాహమున కిచ్చిరి.

2 చినచిన్నారాయినింగారికి వెంకటనరసింహారాయినింగారు గల్గిరి. 3 వీరికి బుల్లిబాబుగారను వాడుకపేరుగల చిన్నారాయినింగారును, నొకపుత్రికయు జన్మించిరి. ఈయన 1872 లో పుట్టి 3-11-190[illegible] లో పరంపదించిరి. వీరికి శ్రీ కస్తూరమ్మగారు అను నర్ధాంగి కలరు ఈమె పార్థసారధి అప్పారావుగారి పుత్రిని దత్తతగొనెను.

(2) వంశము—1 పెదసూరయ్యగారికి పెదచిన్నారావుగారు 2 బుచ్చిసీతయ్యమ్మ కుమార్తె కల్గిరి.

2 పె॥ చి॥ గారికి (ఎ.) ప్రకాశరాయినింగారు

(బి.) చినసూరయ్యగారు జన్మించిరి.

(ఎ) ప్రకాశరాయనింగారికి వెంకటరామారాయనింగారు 2 పెద సీతయ్యమ్మ 3 చినసీతయ్యమ్మ గల్గిరి.

1 వెంకటరామారాయనింగారికి 1 శ్రీ ప్రకాశరాయినింగారు (ఉండూరు) 2 వెంకట సీతారామస్వామిగారు 3 రాజగోపాలరావుగారు బొడమిరి.

2 శ్రీ ప్రకాశరాయనింగారికి ప్రథమభార్యయందు వెంకట్రామారావుగారు (వెంకటగిరి) రెండవభార్యయందు చిన్నారావుగారను పుత్రుండు నొక పుత్రికయు గల్గిరి, వెం॥ సీ॥ రా॥ గారికి ముగ్గురు పుత్రులు రాజగోపాలరావుగారికి ~~వెంకట్రామారావుగారను కుమారుడు~~ గల్గెను.

ప్రకాశరావుగారు మంచి సౌమ్యులు శాంతదయాది సుగుణములు గలవారు ఔదార్యవంతులు అన్నవర సత్యనారాయణస్వామివారి యాలయధర్మకర్తలై ప్రతియేట గళ్యాణమునకు పండిత కవి గాయకుల నాహ్వానించి సన్మానించి విఖ్యాతినొందుచున్నారు,

3 వంశము—(బి) చినసూరయ్యగారికి నాయనగారను పేరుగల బుచ్చితమ్మయ్యగారును 2 నొక కుమార్తెయు, గల్గిరి.

1 బుచ్చితమ్మయ్యగారికి ప్రస్తుతము కిర్లంపూడి సంస్థానములో గొంత భాగమునకు ప్రభువులగు వెంకట సూర్యారావుగారును ముగ్గురు కుమార్తెలు గలరు- సూర్యారావుగారికి చిన్నారావుమొదలగు బిడ్డలు గలరు, పురుషులకు వెంకటరాజగోపాల అను బిరుదుగలదు,

ఇట్లు ఇనుగంటివారి సద్వంశము పుత్రపౌత్రాది పరంపరతో వర్థిల్లుచున్నది,

సమాప్తము

కాకినాడ,
22—4—26

ఇట్లు విధేయుడు,
కూచిమంచి సుబ్బారావు.

ప్రకటనము.

విక్రయమునకు సిద్ధముగా నున్నవి.

ప్రతివారు స్వయముగా హిందీ నేర్చుకొనుటకై మంచి యేర్పాటుతో వ్రాయబడినవి. (వ్యాకరణముకూడా వీనిలోనే యున్నది)

1	శిశుబోధిని (నాగరి తెలుగు లిపిలో)		0—2—0
2	ప్రథమబోధిని	డిటో	0—2—6
3	మొదటిపాఠపుస్తకము (తెలుగులిపిలో)		0—2—0
4	డిటో (రెండవభాగము)	,,	0—2—6
5	రెండవపాఠపుస్తకము	,,	0—3—0
6	మూడవపాఠపుస్తకము	,,	0—4—0
7	[హిందీ తెలుగు నిఘంటువు]		4—0—0

ఆంధ్రదేశమున నిట్టిగొప్పగ్రంథ మిదివఱకు బయలు వెడలలేదు, అనేకమగు పారసీ అరబ్బీ ఉర్దూ పదము లున్నవి.

50 వేల మాటలుగల్గి 750 పేజీలు గలిగి యున్నది.

తెలుగు పుస్తకములు.

1	కాకిశకునము	0—1—0
2	బగ్దాదు (నవల)	0—2—0
3	హిందీ భాషాదర్శిని	0—4—0

హిందీయొక్క వృత్తాంతము తెల్పునది.

కూచిమంచి సుబ్బారావు,
ఫ్రేజరుపేట, కాకినాడ.

END OF
TITLE